www.vishalabharati.com
epaper:vishalabharati.com

సోమవారం, హైదరాబాద్
14 ఆగస్టు 2023
సంపుటి:1 సంచిక:270

# విశాల భారతి

తెలుగు దినపత్రిక



## గాజువాకలో గెలిచేది మేమే..

జగన్ దోపిడీదారుడు .. ఆయనను నమ్మొద్దు
బహిరంగ సభలో పవన్ కల్యాణ్

|2| లో



## మణిపూర్ హింస వల్ల చాలా డిస్టర్బ్ అయ్యా..

### అది విభజన రాజకీయాల ఫలితమే

### కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ

**నేషనల్ బ్యూరో,విశాల భారతి:** మణిపూర్‌లో జరిగిన హింస, దాని వల్ల అక్కడి ప్రజలకు కలిగిన ఇబ్బందుల వల్ల తాను చాలా కలత చెందినట్లు కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ తెలిపారు. ఆ హింసను వెంటనే ఆపాల్సిన అవసరం ఉందన్నారు. ఇప్పటికే మణిపూర్ సగానికి నలిగిపోయిందని.. తగిలిన గాయాలు మానడానికి కొన్ని సంవత్సరాలు పడుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఒక రాష్ట్రంలో విభజన, ద్వేషం, కోపంతో కూడిన రాజకీయాలు చేస్తే ఏమవుతుందో.. అదే మణిపూర్ అల్లర్లు అని రాహుల్ అన్నారు. అది నాకొక ఒక పాఠం అని తెలిపారు. కాబట్టి అందరినీ కుటుంబంలా కలిపి చూడడం చాలా ముఖ్యమని వ్యాఖ్యానించారు.

## బీజేపీలో మరో వికెట్ డౌన్..

- కాంగ్రెస్ లోకి మాజీ మంత్రి చంద్రశేఖర్
- ఎన్నికల సమీపిస్తున్న వేళ కాషాయపార్టీకి షాక్

**విశాలభారతి, హైదరాబాద్:** తెలంగాణలో అధికారం మాదే, బీఆర్ఎస్ కి ప్రత్యామ్నాయం మేమేనంటూ బీరాలు పలికిన బీజేపీ.. ఎన్నికల ముందు బోల్తా పడబోతోంది. ఇటీవల జయసుధకి కాషాయం కండువా కప్పి.. త్వరలో మరిన్ని చేరికలుంటాయని గొప్పలు చెప్పుకున్న తెలంగాణ బీజేపీ తాజా అధ్యక్షుడు కిషన్ రెడ్డికి షాకిస్తూ మాజీ

..మిగతా |2| లో





## కాంగ్రెస్ ప్లాన్ సక్సెస్..

ప్రజాకోర్టుకు భారీగా జనం
క్యాడర్ లో ఉత్సాహం
విబేధాలు వీడి కలిసికట్టుగా పనిచేస్తున్న నేతలు
మరోవైపు చేరికల జోరు
మేనిఫెస్టో విడుదలైతే సీన్ రివర్స్

**హైదరాబాద్,విశాల భారతి:** తెలంగాణలో ఎలాగైనా అధికారంలోకి రావాలని కాంగ్రెస్ పార్టీ భావిస్తున్న విషయం తెలిసిందే. ఇందుకోసం సునీల్ కనుగోలు నేతృత్వంలోని టీమ్ కూడా శాయశక్తులా పనిచేస్తోంది. ఇందులో భాగంగానే తిరగబడదాం తరమికొడదాం అనే నినాదంతో ప్రజా కోర్టు అనే కార్యక్రమానికి రూపకల్పన చేశారు. ఈ ప్రోగ్రామ్ కు ఊహించని స్థాయిలో జనం స్పందన వస్తోంది. కాంగ్రెస్ చేపట్టిన కార్యక్రమానికి భారీగా జనం తరలిరావడంతో ఆ పార్టీ నేతలే ఆశ్చర్యపోతున్నారు. ఇక వివిధ నియోజకవర్గాల్లో లీడర్లంతా సమస్యలను పక్కకు పెట్టి.. కలిసికట్టుగా పనిచేస్తుండటం గమనార్హం.
మరోవైపు దేశవ్యాప్తంగా కాంగ్రెస్ పై ప్రజలకు నమ్మకం కలుగుతోంది. ఇక తెలంగాణలోనూ అదే పరిస్థితి కనిపిస్తోంది. గతంలో కాంగ్రెస్ పార్టీ అంటేనే అంతర్గత కుమ్ములాటలు ప్రముఖంగా కనిపించేవి. కానీ ఇప్పుడు మాత్రం ఆ పరిస్థితి కనిపించడం లేదు.

**అగ్రనేతలు రావాల్సి ఉంది**

అయితే ప్రజాకోర్టు కార్యక్రమానికి అగ్రనేతలు వస్తే మరింత ఊపు వస్తుందని కాంగ్రెస్ కేడర్ అంటోంది. నియోజకవర్గస్థాయి నేతలు వస్తేనే ఈ స్థాయిలో జనం వస్తున్నారు కాబట్టి.. పీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, ఉత్తమ్ కుమార్ రెడ్డి, జగ్గారెడ్డి, దామోదర రాజనర్సింహ, పొన్నాల లక్ష్మయ్య, జానా రెడ్డి వంటి సీనియర్లు కూడా ప్రజా కోర్టుకు హాజరైతే మరింత బాగా ఈ ప్రోగ్రామ్ జనంలోకి వెళ్లే అవకాశం ఉంది.

### కనుగోలు వ్యూహం సక్సెస్

తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ ఎన్నికల వ్యూహకర్త సునీల్ కనుగోలు కొత్త కార్యక్రమాలతో దూసుకుపోతున్నారు. ఆ పార్టీకి జవసత్వాలు తెచ్చేందుకు ప్రయత్నిస్తున్నారు. తిరగబడదాం-తరిమికొడదాం అనే నినాదంతో నూతన కార్యక్రమాలు రూపొందించారు. ప్రజా కోర్టు పేరుతో బహిరంగ సభలు ఏర్పాటు చేసి రాష్ట్ర ప్రభుత్వంపై విమర్శనాస్త్రాలు ఎక్కుపెట్టాలని నాయకులకు సూచించారు. దీంతో ఈ ప్రోగ్రామ్ రాష్ట్రవ్యాప్తంగా అక్కడక్కడా మొదలైంది.

## ఇంకెప్పుడు గుర్తిస్తారు..?

22 ఏండ్లుగా వెన్నంటే ఉన్నా పట్టించుకోరా.
ఉద్యమంలో కేసీఆర్ కుడిభుజంగా ఉన్నా అన్యాయమేనా.
తమ్ముడి మరణం బాధించినా.. ఉద్యమాన్ని ఎన్నడూ వీడలే.
'అనుభవం' పేరిట దూరముంచినా ఏనాడూ ఎదురు చెప్పలే.
ఈసారైనా ఉద్యమనేతను గుర్తించాలని పెరుగుతున్న డిమాండ్.
కార్మిక బాంధవుడికి ఎమ్మెల్యే సీటు ఇచ్చి ప్రోత్సహించాలని వేడుకోలు

|3| లో





## పిల్లుట్ల రఘు'కే హుజూర్ నగర్ సీటు..

THE LEADER

కాంగ్రెస్ అధిష్టానం జాబితాలో పేరు
బీసీ సామాజిక నాయకుడిగా గుర్తింపు
3 ఏండ్లుగా సామాజిక సేవలతో ప్రజల్లో
పలు సర్వేల్లో రఘుకే అనుకూలత
అధికార పార్టీ అవినీతిని ఎండగడుతున్న యువనేత
ఎమ్మెల్యేకు దీటుగా నియోజకవర్గంలో పనులు
రఘుకే తమ ఓటు అని చెబుతున్న ప్రజలు
అధికార పార్టీలోకి ఉత్తమ్ వెళతాడని ప్రచారం
కాంగ్రెస్ కాదంటే ఇండిపెండెంట్ గా పోటీ

|4| లో

## ప్రజల గొంతుకగా పత్రికను ప్రజల్లోకి తీసుకవెళ్లాలి

**- ఎడిటర్ గడ్డం శ్యామ్**

**హైదరాబాద్,విశాలభారతి:** విశాలభారతి పత్రికను ప్రజల గొంతుకగా ప్రజల్లోకి తీసుకువెళ్లేలా పత్రిక టీం సభ్యులు, రిపోర్టర్లు బ్యూరోలు సబ్ ఎడిటర్లు నిరంతరం కృషి చేయాలని ఎడిటర్ గడ్డం శ్యామ్ అన్నారు. ఆదివారం తార్నాకలోని విశాలభారతి కార్యాలయంలో మొదటి వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని నిర్వహించిన సన్నాహక సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రారంభించిన అనతి కాలంలో విశేష ప్రజల్లోకి వెళ్ళడం శుభపరిణామం అని పేర్కొన్నారు. ప్రజల గొంతుకగా పత్రికను నిరంతరం ప్రజల్లో ఉండే విధంగా చూడాలని సూచించారు. పత్రిక ప్రజలకు పాలకులకు వారధిగా ఉండడంతో పాటు నిరంతరం ప్రజా సమస్యలను వెలిక్కి తీసి, ప్రజా సమస్యల పరిష్కారం దిశదిక్సూచిగా ఉండేలా పని చేయాలని పిలునిచ్చారు.ఈ కార్యక్రమంలో గ్రేటర్ హైదరాబాద్ ఇంఛార్జి సులేమాన్, నిజామాబాద్ ఇంఛార్జి రజనీష్,నల్గొండ ఇంఛార్జి వెంకన్న, కోదాడ రవి,ఆర్మూర్ మురళి బాల్కొండ గోవర్ధన్, నడిగుడెం సైదులు, దేవరుప్పుల విష్ణు ,మేడిపల్లి బిక్కి మల్లేష్,షాద్ నగర్ రామ కృష్ణ, శాలిగౌరారం గోపినాథ్,మఠంపల్లి కరుణాకర్ సూర్యాపేట మహేష్,



## గ్రూప్ 2 పరీక్ష రీషెడ్యూల్

- నవంబరు 2, 3 తేదీల్లో నిర్వహణ
- టీఎస్‌పీఎస్సీ ప్రకటన



## ఇందిరా పాకిస్థాన్ ను రెండు ముక్కలు చేశారు..

### ఆ విషయం గుర్తుందా?

### బీజేపీ పిట్టను కూడా కొట్టలేదు

### ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే

**నేషనల్ బ్యూరో,విశాల భారతి:** కాంగ్రెస్ చేసిన పనులను ట్విస్ట్ చేసి తమవిగా చెప్పుకోవడం, ప్రజలను తప్పుదారి పట్టించడం బీజేపీకి అలవాటుగా మారిందని కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే అన్నారు. ఛత్తీస్‌గఢ్ లోని జాంజ్‌గిర్‌చంపా జిల్లాల్లో ఆదివారంనాడు జరిగిన బహిరంగ ర్యాలీలో ఖర్గే మాట్లాడుతూ, దేశానికి అవసరమైన వన్నీ కాంగ్రెస్ ఎప్పుడో చేసిందని అన్నారు.

**చైనా యుద్ధం గురించే కానీ, ఇందిర గురించి మాట్లాడరేం?**

బీజేపీ ఎప్పుడూ 1962 చైనా యుద్ధం గురించే ప్రస్తావిస్తుందే కానీ, ఇందిరాగాంధీ పాకిస్థాన్‌ను రెండుగా విడగొట్టిన విషయం మరిచిపోయిందని ఆయన ఎద్దేవా చాశారు. బీజేపీ కనీసం ఒక పిట్టను కూడా కొట్టలేదన్నారు. పాకిస్థాన్‌ను ఇందిరాగాంధీ రెండుగా విడగొట్టిందని,

..మిగతా |2| లో

# బీజేపీలో మరో వికెట్ డౌన్..

**మొదటిపేజీ తరువాయి**

మంత్రి చంద్రశేఖర్ ని కాంగ్రెస్ లోకి తీసుకొస్తున్నారు టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి. టీడీపీలో తన పాత పరిచయాలను ఉపయోగించుకొని మాజీ మంత్రి చంద్రశేఖర్ ని కాంగ్రెస్ వైపు ఆకర్షించారు రేవంత్ రెడ్డి. మాజీ మంత్రి చంద్రశేఖర్ ఇప్పటికే బీజేపీకి రాజీనామా చేశారు. ఆ తర్వాత టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి ఆయన నివాసానికి వెళ్లి కాంగ్రెస్ లోకి ఆహ్వానించారు. ఈనెల 18న ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే తెలంగాణ పర్యటనకు వస్తున్నారని, ఖర్గే సమక్షంలో చంద్రశేఖర్ కాంగ్రెస్ లో చేరతారని చెప్పారు రేవంత్. ఈనెల 18న పేదలకు మేలు చేసే డిక్లరేషన్ చేయబోతున్నామని తెలిపారు.

**బీజేపీపై ఒత్తిడి పెరుగుతుందా..?**

బీఆర్ఎస్ ని ఓడించటం అటుంచి.. ముందు ఒకరిపై ఒకరు ఆధిపత్యం కోసం ప్రయత్నిస్తున్నారు కాంగ్రెస్, బీజేపీ నేతలు. ఈ దశలో అసంతృప్తుల్ని ఆకర్షించడమే లక్ష్యంగా పెట్టుకున్నారు. అయితే ఇరు పార్టీల్లోనూ అసంతృప్తులున్నారు. చేరికలతో పార్టీని బలోపేతం చేయాలని చూస్తున్న టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి.. మాజీ మంత్రి చంద్రశేఖర్ తో పని మొదలు పెట్టారు. పాత కాంగ్రెస్ నాయకులు కారాలు మిరియాలు నూరుతున్నా.. కొత్తగా చేరికలతో తన వర్గాన్ని పెంచుకుంటున్నారు రేవంత్ రెడ్డి. చంద్రశేఖర్ చేరిక కూడా ఇదే విషయాన్ని బలపరుస్తోంది.

# ఈ నెల 18న కాంగ్రెస్‌లోకి మాజీమంత్రి చంద్రశేఖర్..

- పార్టీలోకి ఆహ్వానించిన రేవంత్ రెడ్డి
- ఖర్గే సమక్షంలో చేరిక
- దళితుల భూములను కేసీఆర్ ప్రభుత్వం దోచుకుంది..చంద్రశేఖర్



**తెలంగాణ బ్యూరో,విశాల భారతి:** ఈ నెల 18న జరిగే కాంగ్రెస్ బహిరంగ సభలో కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే సమక్షంలో మాజీ మంత్రి చంద్రశేఖర్ ఆ పార్టీలో చేరనున్నారు. చంద్రశేఖర్ చేరికపై చర్చలు జరిపేందుకు జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే కాలనీలోని మాజీమంత్రి నివాసానికి రేవంత్ రెడ్డి, మాజీ మంత్రి ప్రసాద్ కుమార్, మాజీ ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి వెళ్లారు. వారిరువురు సుమారు అరగంట పాటు చర్చించుకున్నారు. ఈ సందర్భంగా చంద్రశేఖర్‌ను కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించారని రేవంత్ తెలిపారు. ఇందుకు అంగీకరించిన చంద్రశేఖర్... ఈ నెల 18న జరిగే పార్టీ బహిరంగ సభలో కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే సమక్షంలో కాంగ్రెస్‌లో చేరనున్నారు. ఈ సభలోనే పేదలకు మేలు జరిగే డిక్లరేషన్ ప్రకటన ఉంటుందని రేవంత్ రెడ్డి తెలిపారు. చంద్రశేఖర్ తెలంగాణ రాష్ట్ర సాధనలో తన వంతు కర్తవ్యం నిర్వహించారని రేవంత్ రెడ్డి గుర్తు చేశారు. దళితులకు, గిరిజనులకు ఇచ్చే అసైన్డ్ భూములకు వారికే పూర్తి యాజమాన్య హక్కు కలిగించాలని చంద్రశేఖర్ సూచించారని.. ఈ ప్రతిపాదనకు కాంగ్రెస్ పార్టీ అంగీకరించిందని తెలిపారు. బీఆర్ఎస్ ప్రభుత్వం ఎస్సీలకు తీవ్ర అన్యాయం చేసింది. గతంలో కాంగ్రెస్ పార్టీ ఎస్సీలకు ఇచ్చిన భూములను కేసీఆర్ ప్రభుత్వం లాక్కుంటోంది. దళితుల భూములను రకరకాల రూపాల్లో రూ. 35లక్షల ఎకరాలు ప్రభుత్వం దోచుకుని.. వేలం వేస్తోంది. దళితులకు, గిరిజనులకు ఇచ్చే అసైన్డ్ భూములకు వారికే పూర్తి యాజమాన్య హక్కు కలిగించాలని చంద్రశేఖర్ సూచించారు. ఈ ప్రతిపాదనను కాంగ్రెస్ పార్టీ అంగీకరించింది. బీజేపీ, బీఆర్ఎస్ రెండూ ఒక్కటేనని.. ఆ రెండింటి మధ్య ఫెవికాల్ బంధం ఉంది రేవంత్ రెడ్డి, టీపీసీసీ అధ్యక్షుడు

మాజీమంత్రి చంద్రశేఖర్ శనివారం రాత్రి బీజేపీ క్రియాశీలక సభ్యత్వానికి రాజీనామా చేశారు. రాజీనామా లేఖను పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డికి పంపించారు. బీజేపీ అధ్యక్షుడిగా బండి సంజయ్ మార్పు చేసిన దగ్గర నుంచి.. ఆయన పార్టీ కార్యక్రమాలకు దూరంగా ఉంటూ వస్తున్నారు. దీంతో ఆయనను బుజ్జగించేందుకు ఇటీవల ఈటల.. చంద్రశేఖర్ ఇంటికి వెళ్లిన ప్రయోజనం లేకపోయింది. కిషన్ రెడ్డి పిలిపించుకుని మాట్లాడినా చంద్రశేఖర్ మెత్తబడలేదు. అప్పటినుంచి పార్టీ కార్యక్రమాలకు దూరంగానే ఉన్నారు. కేసీఆర్ అవినీతి ప్రభుత్వాన్ని ఎదురించడం బీజేపీతో సాధ్యమని నమ్మి.. తన అనుచరులతో బీజేపీలో చేరారని చంద్రశేఖర్ గతంలో వెల్లడించారు. కేంద్రానికి బీఆర్ఎస్ ప్రభుత్వం లోటుపాటులు తెలిసినప్పటికీ ఎలాంటి చర్యలు తీసుకోలేదని ఆరోపించారు. బీజేపీ, బీఆర్ఎస్‌కి మధ్య లోపాయికారీ ఒప్పందం ఉందని ఘాటు వ్యాఖ్యలు చేశారు. ఇలాంటి సంఘటనలు గమనించి తప్పనిసరి పరిస్థితుల్లో బీజేపీకి రాజీనామా చేస్తున్నరని ప్రకటించారు. అదే సమయంలో ఆయన రేవంత్‌రెడ్డి ఆహ్వానం మేరకు కాంగ్రెస్‌లో చేరనున్నట్లు ప్రకటించారు. జహీరాబాద్,చేవెళ్లలోని ఏదో ఒక స్థానం నుంచి ఆయన పోటీ చేయనున్నారు.

# ఇందిరా పాకిస్థాన్ ను రెండు ముక్కలు చేశారు..

**మొదటిపేజీ తరువాయి**

ఇప్పుడు బంగ్లదేశ్‌లో ప్రజాస్వామి పాలన జరుగుతోందని గుర్తు చేశారు. కాంగ్రెస్ హయాంలోనే పొరుగుదేశానికి చెందిన లక్ష మందిని అరెస్టు చేసి, ఆ తర్వాత విడుదల చేసిందన్నారు. "మేము పాకిస్థాన్‌తో పోరాడి బంగ్లాదేశ్‌కు విముక్తి కల్పించాం. అదీ కాంగ్రెస్ పవర్. మీరు కనీసం ఒక పిట్టని, లేదా ఎలుకను కూడా వేటాడలేదు'' అని బీజేపీపై ఖర్గే ఘాటు విమర్శ చేశారు. ఛత్తీస్‌గఢ్‌లో కాంగ్రెస్ ''భరోసే కా సమ్మేళన్'' కార్యక్రమంలో ఖర్గే ఆదివారం పాల్గొన్నారు. గత అక్టోబర్‌లో ఏఐసీసీ చీఫ్‌గా బాధ్యతలు చేపట్టిన తర్వాత రాష్ట్రంలో ఖర్గే పర్యటించడం ఇది రెండోసారి. ఈ సందర్భంగా ఖర్గేను ఛత్తీస్‌గఢ్ ముఖ్యమంత్రి భూపేష్ బఘెల్ సన్మానించారు. ఈ ఏడాది చివర్లో ఛత్తీస్‌గఢ్ అసెంబ్లీ ఎన్నికలు జరుగనుండటంతో ఖర్గే పర్యటన ప్రాధాన్యత సంతరించుకుంది.

# గ్రూప్ 2 పరీక్ష రీషెడ్యూల్

- నవంబరు 2, 3 తేదీల్లో నిర్వహణ
- టీఎస్‌పీఎస్సీ ప్రకటన



**తెలంగాణ బ్యూరో,విశాల భారతి:** నవంబరు 2, 3 తేదీల్లో గ్రూప్2 పరీక్ష నిర్వహించాలని టీఎస్‌పీఎస్సీ నిర్ణయించింది. గ్రూప్2 పరీక్షలను రీషెడ్యూల్ చేసినట్లు టీఎస్‌పీఎస్సీ ప్రకటించింది. ఉదయం 10గంటల నుంచి మధ్యాహ్నం 12:30 గంటల వరకు , మధ్యాహ్నం 2:30గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు పరీక్షలు నిర్వహించనున్నట్లు టీఎస్‌పీఎస్సీ వెల్లడించింది. గ్రూప్ 2కు 5.51 లక్షల మంది అభ్యర్థులు దరఖాస్తు చేసుకున్నారు. ఈనెల 29, 30 తేదీల్లో గ్రూప్ 2 పరీక్షలు నిర్వహించాల్సి ఉండగా వరుసగా ఇతర పోటీ పరీక్షలు కూడా ఉండడంతో గ్రూప్ 2 పరీక్షలు వాయిదా కోసం అభ్యర్థులు, విపక్ష నేతలు ఇటీవల ఆందోళనలు చేపట్టారు. లక్షల మంది అభ్యర్థులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా చూసేందుకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తుంది. కాగా, రాష్ట్రవ్యాప్తంగా ఈనెల 29, 30 తేదీల్లో జరగాల్సిన పరీక్షలను వాయిదా వేయాలని కొద్ది రోజులుగా అభ్యర్థులు ఆందోళనలు నిర్వహించారు. దీంతో సీఎం కేసీఆర్ గ్రూప్2 పరీక్షను వాయిదా వేసి.. రీషెడ్యూల్ చేయాలని ఆదేశించారు. సీఎం ఆదేశాల మేరకు సీఎస్ శాంతి కుమారి టీఎస్‌పీఎస్సీ ఛైర్మన్, కార్యదర్శితో చర్చించి నవంబరుకు గ్రూప్2 పరీక్షను వాయిదా వేస్తున్నట్లు ప్రకటించారు. త్వరలోనే కొత్త తేదీలను ప్రకటిస్తామని తెలుపుతూ.. నేడు పరీక్ష తేదీల షెడ్యూల్‌ను టీఎస్‌పీఎస్సీ విడుదల చేసింది.

**కేటీఆర్ ట్వీట్...**

టీఎస్‌పీఎస్సీ నిర్వహించే గ్రూప్2 పరీక్షను రీషెడ్యూల్ చేయాలని సీఎం కేసీఆర్‌ను మంత్రి కేటీఆర్ ట్విటర్ ద్వారా విజ్ఞప్తి చేశారు. అనంతరం పరీక్షను వాయిదా వేస్తున్నట్లు సీఎం కేసీఆర్ సీఎస్‌ను ఆదేశించారు. అందుకు కేసీఆర్‌కు కృతజ్ఞతలు తెలుపుతూ.. లక్షలాది మంది అభ్యర్థులకు ఇబ్బంది కలగకుండా జాగ్రత్తలు తీసుకొని నిర్ణయాలు తీసుకోవాలన్నారు. భవిష్యత్తులో కూడా నియామక ప్రకటనల జారీలో ప్రణాళికాబద్ధంగా వ్యవహరించాలని సీఎం కేసీఆర్ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శితో సూచించినట్లు మంత్రి ట్విటర్ వేదికగా వెల్లడించారు.




# గాజువాకలో గెలిచేది మేమే..

## జగన్ దోపిడీదారుడు .. ఆయనను నమ్మొద్దు

## బహిరంగ సభలో పవన్ కల్యాణ్

**విశాలభారతి,ఆంధ్రప్రదేశ్:**

జనసేన పార్టీ అధ్యక్షుడు పవన్ కల్యాణ్ గాజువాకలో నిర్వహించిన భారీ బహిరంగ సభలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన ప్రసంగిస్తూ గాజువాక తన నియోజకవర్గం అని వెల్లడించారు. ఒక ఆశయంతో ఈ నియోజకవర్గంలో పోటీ చేశానని, కానీ దోపిడీ చేస్తాడు అని తెలిసి కూడా ఈ నియోజకవర్గం జగన్ కు గెలుపును ఇచ్చి, తనకు ఓటమిని ఇచ్చిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇవాళ ఇదే గాజువాక నియోజకవర్గంలో తనకు ప్రజల నుంచి అఖండ స్వాగతం లభించిందని, తాను ఇక్కడ ఓడిపోయిన విషయం తెలియనంత గొప్ప స్వాగతం లభించిందని, ఇంతటి ప్రేమను తాను ఊహించలేదని అన్నారు. భవన నిర్మాణ కార్మికుల కోసం విశాఖలో సభ అంటే భయపడ్డానని, కానీ 2 లక్షలకు పైగా జనం వచ్చి, ఆశయంతో ఉన్న వాడికి గెలుపోటములు అతీతం అని నిరూపించేలా నిలబడ్డారని పవన్ కల్యాణ్ కొనియాడారు. 2024లో గాజువాకలో గెలిచేది జనసేన పార్టీయేనని ధంకా బజాయించారు.

# పవర్ లోకి వస్తే .. మూడేండ్లలో అమరావతి నిర్మిస్తాం

## కులం పేరిట వైసీపీ రాజకీయాలు

**అమరావతి రైతులు ఎన్నో అవమానాలు ఎదుర్కొన్నారు**

**వారికి టీడీపీ అండగా ఉంటుంది**

**తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి లోకేశ్**

**తాడికొండ సెగ్మెంట్ లో యువగళం**



**విశాలభారతి,ఆంధ్రప్రదేశ్:**

విధ్వంసకర విధానాలతో 5కోట్లమంది భవిష్యత్తును జగన్మోహన్ రెడ్డి నాశనం చేశాడు, ఇది కేవలం అమరావతి రైతులకు మాత్రమే సంబంధించిన సమస్య కాదు, యావత్ రాష్ట్రప్రజల సమస్య, సైకో పాలన అంతంతోనే రాష్ట్రానికి మళ్లీ గతవైభవం చేకూరుతుందని యువనేత నారా లోకేష్ పేర్కొన్నారు. తాడికొండ నియోజకవర్గం రావెల శివార్లలో అమరావతి ఆవేదన పేరుతో రాజధాని రైతులతో ఏర్పాటుచేసిన ముఖాముఖి సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే ఉండవల్లి శ్రీదేవి వ్యాఖ్యాతగా వ్యవహరించారు. లోకేష్ మాట్లాడుతూ... రాష్ట్రంలో పరిస్థితులను చూస్తే బాధేస్తోంది. పక్కరాష్ట్రాలను చూస్తే అసూయ కలుగుతోంది. అధికారంలోకి వచ్చిన మూడేళ్లలో మాస్టర్ ప్లాన్ ప్రకారం అమరావతి నిర్మాణం చేపడతాం, రైతులకు చెల్లించాల్సిన కౌలు బకాయిలన్నీ చెల్లిస్తాం. అభివృద్ధి వికేంద్రీకరణ మా నినాదం, అది చేసి చూపిస్తాం. కులం, మతం పేరుతో ప్రజారాజధానిపై ముఖ్యమంత్రి విషం చిమ్మారు, రాష్ట్ర భవిష్యత్తు కోసం భూములిచ్చిన రైతులను తీవ్ర ఇబ్బందుల పాల్జేశారు. అమరావతి రైతులను వేధించిన ఏ ఒక్కరినీ వదలం. వారిపై జ్యుడీషియల్ విచారణ జరిపించి ఉద్యోగాలనుంచి తొలగిస్తాం, అవసరమైతే కటకటాల వెనక్కి కూడా పంపిస్తాం. సైకో పాలన అంతంతోనే మళ్లీ రాష్ట్రానికి గత వైభవం చేకూరి అభివృద్ధి బాటలో పయనిస్తుంది. అమరావతి రైతులు అవమానాలు పడ్డారు..లాఠీ, బూటు దెబ్బలు తిన్నారు. ఈ ప్రాంతంలో సీఎం పర్యటిస్తే పరదాలు కట్టుకుని తిరుగుతున్నాడు. అమరావతి రైతులకు టీడీపీ అండగా ఉంటుంది. నిలిపేసిన పనులు పూర్తి చేసే బాధ్యత టీడీపీ తీసుకుంటుంది. అమరావతిపై 5కోట్లమందిని ఏకతాటిపైకి తెచ్చాం 2014లో రాష్ట్ర విభజన ఎలా జరిగిందో తెలుసు. దశాబ్దాలుగా మనం హైదరాబాద్ ను అభివృద్ధి చేస్తే ఇది మీ రాజధాని కాదని కట్టుబట్టలతో గెంటేశారు. విభజన చట్టంలో రాజధాని ఎక్కడో చెప్పలేదు. 5 ఏళ్లు మీరు ఏంచేశారని అన్నారు..5 కోట్ల ఆంధ్రులను ఒప్పించి ఒకే రాష్ట్రం..ఒకే రాజధాని..అదే అమరావతి అని అనిపించిన వ్యక్తి చంద్రబాబు. ఆనాడు మోడీ, చంద్రబాబు, జగన్ కూడా జై అమరావతి అన్నారు..అందుకే 3 పంటలు పండే భూమిని 29 వేల మంది రైతులు 33వేల ఎకరాలను రాజధాని కోసం త్యాగం చేశారు. రాజధాని ప్రకటన సమయంలో 13 జిల్లాలకు ఏమేం చేయబోతున్నామో చంద్రబాబు అసెంబ్లీ సాక్షిగా చెప్పారు.

**రాష్ట్రంలో పరిస్థితులను చూస్తే బాధేస్తోంది**

రాష్ట్రంలో ప్రస్తుత పరిస్థితులను చూస్తే బాధేస్తోంది. ప్రతిరోజూ పత్రికల్లో కిడ్నాప్, రేప్, కబ్జాల వార్తలే వస్తున్నాయి. పక్క రాష్ట్రాల్లో ఉద్యోగాలు, కంపెనీలొస్తున్నాయని వార్తలు వస్తున్నాయి. చంద్రబాబు ఫాక్స్ కాన్ సంస్థను శ్రీసిటీలో ఏర్పాటు చేస్తే దాన్ని కూడా సైకో సిఎం తెలంగాణకు తరిమారు. ఆ సంస్థ రెండో పెట్టుబడి కర్నాటకలో పెడుతోంది. కంపెనీల వారిని ఈ ప్రభుత్వం ఎన్నో ఇబ్బంది పెడుతోంది. ఇదా మనం కోరుకున్న రాష్ట్రం? చంద్రబాబునాయుడు అభివృద్ధి వికేంద్రీకరణ ఆచరణలో చేసి చూపించారు. అనంతకు కియా, చిత్తూరు సెల్ ఫోన్ కంపెనీ, నెల్లూరుకు హీరో, బర్జర్ పెయింట్ కంపెనీ తెచ్చాం. ఉభయ గోదావరి జిల్లాల్లో ఫార్మా కంపెనీలు నెలకొల్పాం. విశాఖలో అదానీ డేటా సెంటర్, ఫ్రాంక్లిన్ టెంపుల్టన్ ఏర్పాటు చేశాం. కియా, ఫాక్స్ కాన్, టీసీఎల్, ఏషియన్ పేపర్ వంటి బడా కంపెనీలు అమరావతికి రాలేదు. ప్రైవేట్ కంపెనీలు అమరావతికి తీసుకురాలేదు.



# టీడీపీ బస్సు యాత్రలో చంద్రబాబు

- తెలంగాణలో పుంజుకునేందుకు టీడీపీ ప్రయత్నాలు
- ఈ నెల 23 నుంచి బస్సు యాత్ర
- జీహెచ్ఎంసీ పరిధిలోని 24 నియోజకవర్గాల్లో యాత్ర
- టీటీడీపీ అధ్యక్షుడు కాసాని జ్ఞానేశ్వర్



**తెలంగాణ బ్యూరో,విశాల భారతి:**

తెలంగాణలో పూర్వ వైభవాన్ని పొందేందుకు తెలుగుదేశం పార్టీ గట్టిగా కృషి చేస్తోంది. ఖమ్మం సభకు విశేష స్పందన వచ్చిన నేపథ్యంలో తెలంగాణ టీడీపీ శ్రేణుల్లో ఉత్సాహం కనిపిస్తోంది. తెలంగాణ టీడీపీ పగ్గాలు కాసాని జ్ఞానేశ్వర్‌కు అప్పగించాక, పార్టీ కార్యక్రమాలు ఊపందుకున్నాయి. తాజా కార్యాచరణపై టీటీడీపీ అధ్యక్షుడు కాసాని జ్ఞానేశ్వర్ వివరాలు తెలిపారు. రాబోయే ఎన్నికల్లో తెలంగాణలోని 119 నియోజకవర్గాల్లో తెలుగుదేశం పార్టీ పోటీ చేస్తుందని జ్ఞానేశ్వర్ తెలిపారు. నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో జరిగిన మేడ్చల్ పార్లమెంటరీ పార్టీ విస్తృత స్థాయి కార్యవర్గ సమావేశంలో కాసాని పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈ నెల 23 నుంచి టీటీడీపీ బస్సు యాత్ర చేపడుతున్నట్టు వెల్లడించారు. ఈ బస్సు యాత్రలో పార్టీ జాతీయ అధ్యక్షుడు చంద్రబాబునాయుడు కూడా పాల్గొంటారని తెలిపారు. జూబ్లీహిల్స్ పెద్దమ్మ ఆలయం నుంచి యాత్రను ప్రారంభిస్తామని వివరించారు. జీహెచ్ఎంసీ పరిధిలోని 24 అసెంబ్లీ నియోజకవర్గాల్లో ఈ బస్సు యాత్ర కొనసాగుతుందని కాసాని పేర్కొన్నారు. అనంతరం, జిల్లాల్లో బస్సు యాత్ర చేపడతామని వెల్లడించారు. అంతేకాకుండా తెలంగాణలో తెలుగుదేశం పార్టీకి ప్రత్యేక గుర్తింపు ఉన్న మల్కాజిగిరిలో వచ్చే ఎన్నికల్లో భారీ మెజారిటీ దిశగా ముందు సాగాలని కార్యకర్తలకు సూచించారు. ఎన్నికల్లో పోటీ చేస్తామని భయపడి భారాస నాయకులు తరచూ.. తెలుగుదేశం పార్టీ ఎక్కడ ఉందని ప్రచారం చేస్తూ ఓటర్లను మభ్య పెడుతున్నారన్నారు. ప్రజల కోసం నిరంతరం కృషి చేసే తెలుగుదేశం పార్టీ నాయకులు అంతటా ఉన్నారని, వారిని మేల్కొలిపి ఓటు వేసేందుకు నడిపించాలని కార్యకర్తలను కోరారు. తెలంగాణలో తెలుగుదేశం పార్టీ లేదన్న పార్టీలకు ఈ ఎన్నికలే గుణపాఠం కావాలన్నారు.



# ప్రభుత్వ పాఠశాల బలోపేతానికి మరో ముందడుగు..

**-ఎస్ ఆర్ ఆర్ సంస్థల అధినేత పరుపాటి శ్రీధర్ రెడ్డి( శ్రీనివాస్ రెడ్డి)..**

**వరంగల్ బ్యూరో,విశాల భారతి:.** ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి మైలారం గ్రామానికి చెందిన పరుపాటి శ్రీధర్ రెడ్డి తన దాతృత్వాన్ని చాటుకుంటున్నారు.ఇప్పటికే గ్రామంలో పలు సేవా కార్యక్రమాలు నిర్వహించిన శ్రీధర్ రెడ్డి గ్రామ అభివృద్ధిలో తనకంటూ ఓ పేరును సంపాదించుకున్నారు..తాజాగా మైలారం గ్రామంలోని ప్రాథమిక పాఠశాల మరియు ఉన్నత పాఠశాలలో (1నుండి 10 వరకు) పిల్లలకు నేడు (సోమవారం) సుమారు లక్ష రూపాయలు విలువచేసే విద్యోపకరణాల ప్రభుత్వ పాఠశాలలో అందించనున్నారు. ప్రభుత్వ పాఠశాలలో విద్యను అభ్యసిస్తున్న నిరుపేద విద్యార్థులకు ఇలాంటి దాతల సహాయ సహకారాలు వారి విద్యకు ఎంతగానో సహాయపడుతుందని గ్రామస్తులు అభిప్రాయపడుతున్నారు. శ్రీధర్ రెడ్డి ప్రభుత్వ పాఠశాల పిల్లల మీద చూపుతున్న వాత్సల్యం పై గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.







22 ఏండ్లుగా కేసీఆర్ వెంటే ఉన్నా.. ఏనాడు ఆయన మాటను జవదాటలేదు. ఆయన ఏ బాధ్యత అప్పగించినా అహర్నిశలు పనిచేయడమే ఆయనకు తెలుసు. అయినా ఎందుకో ఇప్పటికీ ఆయనకు న్యాయం జరుగడం లేదు. గత మూడు దఫాలుగా ఎమ్మెల్యేగా గెలిచి ప్రజలకు సేవలు చేయాలన్న ఆయన ఆశలు నెరవేరడం లేదు. అయినా తనకు కేసీఆర్ పై అపార నమ్మకం ఉందని, ఈసారి తనకు ఎమ్మెల్యేగా అవకాశం ఇస్తారని ధీమాతో ఉన్నారు టీటీయూసీ(తెలంగాణ ట్రేడ్ యూనియన్ సెల్) రాష్ట్ర అధ్యక్షుడు, తెలంగాణ ఉద్యమ నేత మోతె శోభన్ రెడ్డి.

# ఇంకెప్పుడు గుర్తిస్తారు..?

## 22 ఏండ్లుగా వెన్నంటే ఉన్నా పట్టించుకోరా.

### ఉద్యమంలో కేసీఆర్ కుడిభుజంగా ఉన్నా అన్యాయమేనా.

### తమ్ముడి మరణం బాధించినా.. ఉద్యమాన్ని ఎన్నడూ వీడలే.

### 'అనుభవం' పేరిట దూరముంచినా ఏనాడూ ఎదురు చెప్పలే.

### ఈసారైనా ఉద్యమనేతను గుర్తించాలని పెరుగుతున్న డిమాండ్.

### కార్మిక బాంధవుడికి ఎమ్మెల్యే సీటు ఇచ్చి ప్రోత్సహించాలని వేడుకోలు









విశాల భారతి,తెలంగాణ బ్యూరో:

**సీటు ఇస్తే.. విజయం పక్కా**

ప్రస్తుతం ఆయన సతీమణి మోతె శ్రీలత తార్నాక డివిజన్ కార్పొరేటర్ గా, జీహెచ్ఎంసీ డిప్యూటీ మేయర్ గాబాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. దీంతో సికింద్రాబాద్ నియోజక వర్గంలో ఆయనకు పట్టుంది. అదే సమయంలో ఉప్పల్ ప్రాంతంలోనూ బలమైన కార్మికులు, ప్రజల మద్దతు ఉంది. రెండు నియోజవర్గాల్లోని కార్మికులు, శ్రామికులు, బడుగు బలహీన వర్గాలలో ఆయనకు మంచి పేరుంది. ప్రభుత్వం తీసుకొచ్చిన అనేక సంక్షేమ కార్యక్రమాలను లబ్ధిదారులకు చేరువ చేయడంలో ఆయన విశేషంగా కృషి చేసారు. తన సతీమణితో కలిసి నిత్యం ప్రజల్లో ఉంటున్నారు. వారి సేవల్లోనే నిత్యం గడుపుతున్నారు. దీంతో ప్రజా సేవకు అంకితమైన తనకు ఎమ్మెల్యేగా అవకాశం ఇవ్వాలని ఈ రెండు నియోజకవర్గాల ప్రజలు, కార్మికులు ముక్తకంఠంతో డిమాండ్ చేస్తున్నారు. కార్మికబాంధువుడు మోతె కు కేసీఆర్ సీటు ఇస్తే.. గెలిపించుకుంటామని గట్టిగా చెబుతున్నారు. గత కొన్ని సంవత్సరాలుగా సభలు, సమావేశాలు ఏర్పాటు చేసి ఇదే డిమాండ్ ను కేసీఆర్ ముందు పెడుతున్నారు.

**కేసీఆర్ తో ఉద్యం సాన్నిహిత్యం**

2001 ఏప్రిల్ 27 టీఆర్ఎస్ పార్టీ స్థాపన కంటే ముందునుంచి కేసీఆర్ తో ఉద్యమ సాంగత్యం ఉంది. ఆయనతో కలిసి ఎన్నో చర్చల్లో పాల్గొన్నారు. ఎందరో మేధావులను కలిసి ఉద్యమ బాటలకు దారులు వేశారు. కరీంనగర్ సింహగర్జన తర్వాత 2001 మే 3న 1500మంది అనుచరులతో జలదృశ్యంలో టీఆర్ఎస్ పార్టీలో చేరారు. అప్పట్లోనే పెద్ద సంచలనంగా గుర్తింపు తెచ్చుకుంది. అనంతరం హైదరాబాద్ లో తొలిసారిగా తార్నాక నడిగడ్డ మీద టీఆర్ఎస్ పార్టీ జెండాను కేసీఆర్ చేత ఎగురవేయించి సత్తా చాటుకున్నారు. అనంతర కాలంలో కేసీఆర్ వెంటే



తన ప్రయాణం సాగింది. కేసీఆర్ ఎక్కడ ఉంటే అక్కడ శోభన్ రెడ్డి ఉండాల్సిందే. అంత సాన్నిహిత్యం ఉంది ఇద్దరిమధ్య. అప్పట్లో టీఆర్ఎస్ పార్టీకి ఉన్న చిన్నసైన్యంలో ఆయన కీలక భూమిక పోషించారు.

**కార్మిక బాంధువుడిగా గుర్తింపు**

2006లో యూనియన్ ను స్థాపించి కార్మిక బాంధవుడిగా గుర్తింపు పొందారు. అన్నా.. అంటే చాలు వాలిపోయే తత్వంతో కార్మిక జనాల్లో జననేతగా గుర్తింపు తెచ్చుకున్నారు. ఎన్నో కార్మిక సంఘాలను ఏర్పాటు చేసి.. ఉద్యమం వైపుగా వారిని నడిపించిన నేతగా గుర్తింపు పొందారు. శ్రామిక, కార్మిక వర్గాలను టీఆర్ఎస్ పార్టీకి దగ్గర చేయడానికి ఆయన ఎంతో కృషి చేశారు. ఇన్నేళ్లుగా ఆయనను దగ్గరనుంచి చూసిన కార్మిక నేతలు సైతం శొభన్ అన్నకు ఎమ్మెల్యే సీటు ఇవ్వాలని కేసీఆర్ ను డిమాండ్ చేస్తున్నారు. ఈ మేరకు తరచూ సమావేశాలు ఏర్పాటు చేసి తమ నినాదాన్ని వినిపిస్తున్నారు. కేసీఆర్ ఇప్పటికైనా గుర్తించి అవకాశం ఇవ్వాలని కోరుతున్నారు.

**కేసీఆర్ చెప్పాడని.. తృణపాయంగా వదిలేశారు**

2004లో ఎమ్మెల్యేగా తొలిసారి అవకాశం వచ్చినా అలయెన్స్ కారణంగా వదులుకున్నారు. పార్టీ బీఫాం ఇచ్చినా.. అప్పటికే ప్రచారం ప్రారంభించినా.. జనాల్లో కాబోయే ఎమ్మెల్యే అని గుర్తింపు తెచ్చుకున్నా.. కేసీఆర్ ఆదేశించడంతో మారుచెప్పకుండా బీఫారాన్ని తిరిగి ఇచ్చిన లక్ష్మణుడు. 2001లో తార్నాక కార్పొరేటర్ గా పోటీ చేసిన సమయంలో కేసీఆర్ నా తరఫున ఇంటింటి ప్రచారం చేశారు. 2009లోనూ మరోసారి అన్యాయం జరిగింది. అప్పట్లో టీడీపీతో అలయెన్స్ కారణంగా సికింద్రాబాద్ స్థానాన్ని తలసానికి ఇచ్చారు. ఉప్పల్ నియోజక వర్గాన్ని ఆశించినా ముత్తిరెడ్డికి కేటాయించారు. మరోసారి కేసీఆర్ చెప్పాడని ఎదురుచెప్పకుండా వెనక్కుతగ్గారు. ఇన్ని జరిగినా ఏనాడు నోరు తెరిచి ఎదురు ప్రశ్నించలేదు. పైరవీలు చేయలేదు. కేసీఆర ్ఏనాడైన తనకు న్యాయం చేస్తాడన్న నమ్మకంతో వేచిచూస్తున్నారు.

**కేసీఆర్ చెబితే తిరుగుండదు**

2018 ఆగస్ట్ లో తన భర్త్ డే సందర్భంగా సీఎం కేసీఆర్ ను కలిసిన సమయంలో తనకు న్యాయం చేస్తానని చెప్పారని శోభన్ రెడ్డి చెప్పారు. కేసీఆర్ చెబితే దానికి తిరుగుండదని, అది తప్పకుండా జరిగి తీరుతుందని అన్నారు. తప్పకుడా ఇసారి తనకు న్యాయం చేస్తారని నమ్మకంగా ఉన్నట్లు పేర్కొంటున్నారు. తన వెన్నంటి ఉండే కార్మికులు కూడా ఇదే డిమాండ్ చేస్తున్నారని, వారి కోరికలో న్యాయం ఉందన్నారు. ఇన్నాళ్లూ తాను ఏనాడు నోరు తెరిచి ఇది కావాలని అడగలేదని, ఇసారి మాత్రం వెనక్కు తగ్గేదేలే అని అంటున్నారు. ఇప్పుడు కాకపోతే ఇంకెప్పుడు తనకు న్యాయం జరుగుతుందని ప్రశ్నిస్తున్నారు.

**తనకు మాత్రం న్యాయం జరగాల్సిందే**

2013లో తన తమ్ముడు మోతె రాంరెడ్డి అమరుడయ్యాడు. అయినా తాను ఏనాడు ఆయన మరణాన్ని వాడుకోలేదంటున్నారు. తెలంగాణ అమరుడి కుటుంబంగా తనకు గర్వంగా ఉందని, అదే సమయంలో తనకు కేసీఆర్ పై నమ్మకం ఉందన్నారు. తన గుండెల్లో కేసీఆర్ ఎప్పటికీ ఉంటాడని అనేక సందర్భాల్లో చెప్పారు. తాను తెచ్చిన నేతలు ఎమ్మెల్యేలు అయి, మంత్రులుగా ఉన్నా తాను ఏనాడు నిరాశ చెందలేదని చెబుతున్నారు. తనకు ఓ అవకాశం ఇవ్వాలని కోరుతున్నట్లు తెలిపారు. ఎవరికి అన్యాయం చేయడం తన ఉద్దేశం కాదని, కానీ తనకు మాత్రం న్యాయం జరగాల్సిందేనని కోరుతున్నారు. ఈసారి తప్పకుండా కేసీఆర్ అవకాశం ఇచ్చి ప్రజలకు సేవ చేసే అవకాశం కల్పిస్తారని నమ్మకంగా ఉన్నట్లు చెబుతున్నారు









# పిల్లుట్ల రఘు'కే హుజూర్ నగర్ సీటు..

- కాంగ్రెస్ అధిష్టానం జాబితాలో పేరు
- బీసీ సామాజిక నాయకుడిగా గుర్తింపు
- 3 ఏండ్లుగా సామాజిక సేవలతో ప్రజల్లో
- పలు సర్వేల్లో రఘుకే అనుకూలత
- అధికార పార్టీ అవినీతిని ఎండగడుతున్న యువనేత
- ఎమ్మెల్యేకు దీటుగా నియోజకవర్గంలో పనులు
- రఘుకే తమ ఓటు అని చెబుతున్న ప్రజలు
- అధికార పార్టీలోకి ఉత్తమ్ వెళతాడని ప్రచారం
- కాంగ్రెస్ కాదంటే ఇండిపెండెంట్ గా పోటీ









**విశాలభారతి స్టేట్ బ్యూరో:** రాబోయే సార్వత్రిక ఎన్నికలలో పోటీ చేసేందుకు నాయకులు సన్నద్ధం అవుతున్నారు. అందులో భాగంగా హుజూర్ నగర్ నియోజకవర్గం నుంచి ప్రతిపక్ష కాంగ్రెస్ పార్టీ తరపున పోటీ చేసేందుకు ఓజో ఫౌండేషన్ చైర్మన్, యువనేత, బీసీ సామాజిక వర్గానికి చెందిన పిల్లుట్ల రఘు కూడా సన్నద్ధమవుతున్నారు. ఇప్పటికే కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత ఉత్తమ్ కుమార్ రెడ్డి అధికార పార్టీ బీఆర్ఎస్ లోకి వెళతారన్న వార్తల నేపథ్యంలో కాంగ్రెస్ అధిష్టానం రఘుకే సీటు కేటాయించనున్నదని తెలుస్తోంది. ప్రస్తుత తెలంగాణ చీఫ్ రేవంత్ రెడ్డికి కూడా రఘు దగ్గర మనిషి కావడంతో ఆయనకే సీటు పక్కా అనే విషయం నియోజకవర్గంలో చక్కర్లు కొడుతోంది. ఇవన్నీ పక్కనబెడితే ఇటీవల నిర్వహించిన పలు సర్వేల్లోనే రఘు పేరు ప్రస్తావనకు రావడంతో ఢిల్లీ అధిష్టానం కూడా రఘుకే సీటు కేటాయించే అవకాశం ఉన్నట్లు రాజకీయ వర్గాల్లో చర్చ నడుస్తోంది. అన్నింటికి తోడు రెండు తెలుగు రాష్ట్రాల్లో నాయి బ్రాహ్మణ కులానికి చెందిన నేత ఎవరూ ఇప్పటివరకు లేరని రాజకీయ రంగ నిపుణులు చెబుతున్నారు. దీనికితోడు ఒక్కో ఎంపీ స్థానం పరిధిలో ఇద్దరు బీసీ వర్గాలకు అసెంబ్లీ సీట్లు కేటాయించాలనే నిర్ణయాన్ని కాంగ్రెస్ తీసుకున్నట్లు తెలుస్తోంది. ఇవన్నీ రఘుకు కలిసివచ్చే అవకాశలే అన్నదాంట్లో ఎలాంటి సందేహం అక్కర్లేదు.

**అన్నీ పాజిటివ్వే..**

ఇక బలాబలాల విషయానికి వస్తే అధికార ఎమ్మెల్యేపై ఉన్న వ్యతిరేకత ఈయనకు కలిసి వచ్చే అవకాశంగా ప్రజలు చెబుతున్నారు. బీసీ నేతగా, ఎప్పుడు పిలిచినా ప్రజలకు అండగా నిలుస్తాడనే పేరు సంపాదించడం పిల్లుట్లకు కలిసివచ్చే అవకాశం ఉంది. అధికార పార్టీ నేతల మధ్య కుమ్ములాటలు, సిట్టింగ్ ఎమ్మెల్యే కంటే అధికంగా ప్రజల్లో ఉండటం కూడా ప్రజల్లో ఆయన గ్రాఫ్ పెరిగింది. యువ నాయకుడుగా, వెనుకబడిన తరగతికి చెందిన వాడు కావడం, ఇప్పటి వరకు చేసిన మంచి పనులు వంటివి రాబోయే రోజుల్లో రఘుకు కలిసివచ్చే అవకాశం ఉంది.

బీఆర్ఎస్ అవినీతిని ఎండగట్టడం, కష్టపడి పనిచేయడం, నియోజకవర్గంలో మంచి పేరు పొందిన నాయకుడిగా ఎదిగి, ఎమ్మెల్యే టికెట్ ఆశిస్తున్నందునా కాంగ్రెస్ అధిష్టానం రఘుకు అనుకూలంగా నిర్ణయం తీసుకునే అవకాశం ఉంది.ఒకవేళ టికెట్ రాకపోతే ఇండిపెండెంట్ గా నైనా బరిలో నిలవడం ఖాయమనే సంకేతాలను రఘు ఇప్పటికే ఇచ్చారు. కాంగ్రెస్ పార్టీ తరపున సీటు పొంది రాబోవు శాసనసభ ఎన్నికల్లో హుజూర్ నగర్ నుండి కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేసి విజయం సాధించేందుకు ఇప్పటి నుంచే ప్రణాళికలు రచిస్తున్నారు.

**బలాబలాలు**

ఉత్తమ్ కంటే ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీని పటిష్టం చేస్తున్న నాయకుడిగా గుర్తింపు పొంది అందర్నీ కలుపుకుపోయే తత్వంతో ముందుకు సాగుతున్నారు. కాంగ్రెస్ పార్టీ అధిష్టానం కూడా కొత్త నాయకత్వం వైపు దృష్టి సారించడంతో రఘుకు రూట్ క్లియర్ అయినట్టేనని భావిస్తున్నారు. దీనికితోడు నియోజకవర్గ ప్రజలు కూడా రఘుకే ఓటు వేస్తామని, ఆయనకే తమ మద్దతు అని ఇప్పటికే బహిరంగంగానే ప్రకటిస్తున్నారు. స్థానిక నాయకుడిగా పేరూ పొందటం కలిసి వచ్చే అంశాలుగా మారాయి రఘుకి. అధికార పార్టీలో గ్రూప్ రాజకీయాలు, వర్గ విబేధాలు, ఎమ్మెల్యే స్థానానికి పోటీలో ఇతరులు ఉండటం, సిట్టింగ్ ఎమ్మెల్యే సైదిరెడ్డి అంటే పడనివారు, కొన్ని చోట్ల బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు వర్గాలుగా విడిపోవడం వంటివి, ప్రభుత్వ వ్యతిరేకత రఘుకు కలిసి వచ్చే అవకాశం ఉంది. రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో రఘుకు కాంగ్రెస్ పార్టీ టికెట్ కేటాయిస్తే ప్రజలు పట్టం కట్టే అవకాశాలు పుష్కలంగా కనిపిస్తున్నట్టు నియోజకవర్గ ప్రజలు చెబుతున్నారు. వెనుకబడిన సామాజిక వర్గానికి చెందిన వ్యక్తి హుజూర్ నగర్ నియోజకవర్గ శాసన సభ్యునిగా అవకాశం దక్కుతుందని నియోజకవర్గ ప్రజలు భావిస్తున్నారు.

### ఇదీ పిల్లుట్ల నేపథ్యం

వెనుకబడిన సామాజిక వర్గామైన నాయి బ్రాహ్మణ కులానికి చెందిన వాడు రఘు. సమాజ సేవలో ముందుండి ప్రజలకు చేరువగా ఉంటూ ఆదపలో ఆదుకునే నాయకుడిగా పేరు సంపాదించుకున్నారు. బీఆర్ఎస్ సిట్టింగ్ ఎమ్మెల్యేకు దీటుగా నియోజవర్గంలో తిరుగుతున్నారు. సంక్షేమ పథకాలు అందేలా చూస్తున్నారు. ప్రజల నోళ్లలో నాలుకలా మారారు. తన ఫౌండేషన్ సాయంతో ఎన్నో ప్రజా ప్రయోజన కార్యక్రమాలను నిర్వహించారు. ముఖ్యంగా యువతకు ఆదర్శంగా నిలుస్తున్నారు. వారికి ఉద్యోగాలు కల్పించేందుకు ఎంత ఖర్చయినా భరిస్తూ.. కోచింగ్ ఇప్పిస్తున్నారు. రాబోవు ఎన్నికల్లో ఎమ్మెల్యేగా పోటీ చేసేందుకు పావులు కదుపుతున్నారు. గత 3 ఏండ్లుగా నియోజకవర్గ వ్యాప్తంగా సామాజిక సేవ కార్యక్రమాలు నిర్వహించి ప్రజల్లో మంచి నాయకుడిగా పేరు సంపాదించుకున్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు అందేలా తన టీముతో చర్చలు తీసుకుంటున్నారని పేరు తెచ్చుకున్నారు.

---

## ఆదివాసి గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వం నిధులు మంజూరు చేయాలి

**ఐఎఫ్ టియు జిల్లా నాయకులు నాగేశ్వరరావు**




**మణుగూరు, విశాల భారతి :** ఆదివాసి గ్రామాల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం నిధులు మంజూరు చేయాలని పాఠశాలల నిర్మాణానికి అటవీ శాఖ అధికారులు అడ్డంకులు సృష్టించకూడదని ఐ ఎఫ్ టి యు జిల్లా నాయకులు మిడిదొడ్ల నాగేశ్వరావు ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు.ఆగస్టు 9 నుండి 15 వరకు అంతర్జాతీయ ఆదివాసి హక్కుల సాధన వారోత్సవాలు నిర్వహించాలని ఆదివాసీలు ఎదుర్కొన్న ప్రధాన సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లాలని పరిష్కారం అయ్యేలా చూడాలని న్యూ డెమోక్రసీ కేంద్ర కమిటీ పిలుపులో భాగంగా మణుగూరు ఏరియా ఐ ఎఫ్ టి యు బృందం మణుగూరు మండలం రామానుజవరం పంచాయతీ పరిధిలోని సింగరేణి నిర్వాసిత ఆదివాసి పెద్దిపల్లి గ్రామాన్ని ఆదివారం సందర్శించారు.పెద్దిపల్లి గ్రామానికి రోడ్లు ఇతర అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం నిధులు మంజూరు చేసినా అటవీ శాఖ అధికారులు అడ్డంకులు సృష్టిస్తున్నారని తమ దృష్టికి వచ్చిందని గ్రామంలో పాఠశాల నిర్మాణానికి సింగరేణి ఉద్యోగులు ఆర్థిక సహకారం ఇవ్వడానికి ముందుకు వచ్చినా కూడా ఫారెస్ట్ అధికారులు అభ్యంతరం చెప్పడంతో పాఠశాల నిర్మాణం కూడా నిలిపివేశారని పిల్లలు ఆగమైపోతున్నారని వాపోయారు. ఆదివాసీ విద్యార్థిని విద్యార్థుల చదువుకు ప్రోత్సహించాల్సిన ప్రభుత్వ శాఖలే ఇలా వ్యవహరించడం సరికాదని ఆయన అభిప్రాయపడ్డారు, పినపాక నియోజకవర్గం పరిధిలోని ఆదివాసి గిరిజన గ్రామాలు పెద్దిపల్లి తో పాటు కొండాపురం, కొమ్ముగూడెం,బుగ్గ, ఖమ్మం తోగు, బుడుగుల,రేగుల గండి సర్వాయి గుంపు రాయన్నపేట కుమ్మరి గుంపు కొత్త గుంపు, మనుబోతుల గూడెం తదితర గ్రామాల అభివృద్ధికి ప్రత్యేకించి విద్యుత్ ,రహదారి, త్రాగునీటి సౌకర్యం పాఠశాలల నిర్మాణం తదితర సమస్యల పరిష్కారానికి నిధులు మంజూరు చేయాలని కోరుతూ తమ యూనియన్ ఆధ్వర్యంలో ఇటీవల జిల్లా కలెక్టర్ కి రాష్ట్ర ప్రభుత్వ విప్ రేగా కాంతారావు కి కూడా వినతి పత్రాలు అందజేసినట్లు తెలిపారు. నాగేశ్వరరావు అంగోత్ మంగీలాల్ ,సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ అశ్వాపురం మండల కార్యదర్శి సాధన పల్లి రవి ,పెద్ది పల్లి గ్రామ పెద్ద మడకం బాబురావు, గ్రామస్తులు పాల్గొన్నారు.

---



## షేక్.యాకూబ్ పాషా కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే రెడ్యానాయక్

**మహబూబాబాద్,విశాలభారతి:** మహబూబాబాద్ జిల్లా కురవి మండలం కొత్తూరు (సి) గ్రామానికి చెందిన సీనియర్ నాయకుడు మండల మైనారిటీ సెల్ ఉపాధ్యక్షులు మరియు ఆదర్శ వైద్యులు షేక్.యాకూబ్ పాషా కుమార్తె గత రాత్రి పాము కాటుకు గురై చికిత్స పొందుతూ తుదిశ్వాస విడవగా డోర్నకల్ శాసన సభ్యులు డి.ఎస్. రెడ్యానాయక్ ఆ బాలిక మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను ఓదార్చి వారి కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. వారి వెంట బి.అర్.ఎస్ జిల్లా నాయకులు బజ్జూరి పిచ్చిరెడ్డి, మండల అధ్యక్షుడు తోట లాలాయ్య, యూత్ రాష్ట్ర నాయకులు గుగులోతు రవి, గ్రామ సర్పంచ్ యానాల గంగాధర్ రెడ్డి, కాంపెల్లి సొసైటీ చైర్మన్ కొండపల్లి శ్రీదేవి, శ్రీశైలం, గ్రామ నాయకులు సత్యనారాయణ, రాందాసు, వివిధ గ్రామాల నాయకులు బిక్షమయ్య, బానోతు శ్రీను, బేగావతు బాలాజీ, మేక. నాగిరెడ్డి, బానొతు.మ తుకారాం, షేక్ ముస్తఫా, తదితరులు పాల్గొన్నారు.

---




## ప్రభుత్వ నిర్లక్ష్యంతో పేద ప్రజలు సంక్షేమ పథకాలకు దూరమవుతున్నారు

**సోడే రవికుమార్ దొర**

**మణుగూరు, విశాల భారతి :** అర్హులైన పేద ప్రజలకు నూతనంగా రేషన్ కార్డులు మంజూరు చేయకపోవడం వలన పేద ప్రజలు పొందవలసిన సంక్షేమ పథకాలు పొందలేక, అన్యాయంకు గురవుతున్నారని ఆదివాసి సేన మణుగూరు మండల అధ్యక్షులు సోడే రవికుమార్ దొర అన్నారు. ఈ సందర్భంగా ఆదివారం మాట్లాడుతూ కొత్తగా రేషన్ కార్డులు మంజూరు చేయకపోవడం వల్ల ఆదివాసులు పేద ప్రజలు,ఆరోగ్యం కొరకు కేంద్ర ప్రభుత్వం అందిస్తున్నటువంటి ఆయుష్మాన్ భారత్ వంటి పథకాన్ని సద్వినియోగం చేసుకోలేకపోతున్నారని వాపోయారు. డబల్ బెడ్ రూమ్ ఇల్లులు ,గృహలక్ష్మి వంటి పథకాలతో పాటు అనేక సంక్షేమ పథకాలను రాయితీలను పొందలేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. కేవలం పథకాల పేరిట ప్రచారం చేసుకోవడం తప్ప, నిజమైన పేద ప్రజలకు న్యాయం చేయాల్సినటువంటి దిశగా ప్రజాప్రతినిధులకు ప్రభుత్వాలకు ఏమాత్రం ఆలోచన లేదన్నారు. సీజనల్ వ్యాధులతో ప్రజలు నియోజకవర్గంలో పిట్టల రాలిపోతున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఆయుష్మాన్ భారత్ పథకం పై సరైన విధంగా సద్వినియోగం చేసే విధంగా ప్రజలకు అధికారులు ప్రజాప్రతినిధులు ఏం మాత్రం అవగాహన చేయకపోవడం అత్యంత దారుణమన్నారు.ఏజెన్సీ ప్రాంతంలో నేటికీ పూర్తిస్థాయి వైద్య సిబ్బంది, సదుపాయాలు లేక కోట్ల రూపాయలతో కట్టినటువంటి భవనాలు ఖాళీగా దర్శనమిస్తున్నాయని తెలిపారు. గృహలక్ష్మి పథకం కొరకు అమలు చేసుకునేటువంటి గిరిజనేతరులకు మైదాన ప్రాంతంలో స్థలాలు కేటాయించి , ఆర్థిక సాయం చేసి న్యాయం చేయాలని అన్నారు, అంతేకాకుండా దరఖాస్తు చేసుకున్నటువంటి ప్రతి గిరిజనుడికి పథకాన్ని అమలు చేయడం పాటు , అదనంగా మరొక 3 లక్షల రూపాయలని ఆదివాసి దరఖాస్తుదారులకు గిరిజన సంక్షేమ శాఖ నుంచి అందించాలని వారు కోరారు. ఈ సమావేశంలో సంఘ అధ్యక్షులు గనేబోయిన ముత్తయ్య మండల కార్యదర్శి పూనేం నాగరాజు ,సురేంద్రర్, బండారు కృష్ణ, నాగేశ్వరరావు, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

---



## బాలుర వసతి గృహాన్ని సందర్శించిన బీఆర్ఎస్ నాయకులు

**మణుగూరు, విశాల భారతి :** రాష్ట్ర ప్రభుత్వ విప్ రేగా కాంతారావు ఆదేశాల మేరకు పినపాక నియోజకవర్గ యువజన విభాగం అధ్యక్షుడు మట్టపల్లి సాగర్ యాదవ్గి రిజన సంక్షేమ కళాశాల బాలుర వసతి గృహాన్ని ఆదివారం సందర్శించారు. విద్యార్థుల వసతులు వారి ఆరోగ్య పరిస్థితులు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మట్టపల్లి సాగర్ యాదవ్ మాట్లాడుతూ అశోక్ నగర్ లోని గిరిజన సంక్షేమ బాలుర వసతి గృహం విద్యార్థులు జ్వరాలతో బాధపడుతున్నారు. విషయం తెలుసుకున్న బీఆర్ఎస్ పార్టీ యువజన నాయకులు, అర్ ఎంపి డాక్టర్ కోటిని తీసుకొని వెళ్ళి హాస్టల్ ను సందర్శించి అక్కడ విద్యార్థులను మణుగూరు 100 పడకల ఆసుపత్రి నందు సూపరింటెంట్ తో మాట్లాడి వారికి రక్త పరీక్షలు,అలాగే కళ్ళ కలకలు వచ్చిన వారికి ఐ డ్రాప్స్ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మణుగూరు మండల యువజన నాయకులు సురేష్ , సూర్యం, సునీల్ కుమార్ డేగల సంపత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



---



## ఫుట్బాల్ రాష్ట్ర స్థాయి పోటీలలో జిల్లా జట్టు విజేతగా నిలవాలి

**ఫుట్బాల్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి గిరిబాబు**

**నల్గొండ,విశాలభారతి:** ఈనెల 16 నుంచి 19వ వరకు వనపర్తి జిల్లా పెబ్బేరులో జరిగే రాష్ట్ర స్థాయి సీనియర్ పురుషుల ఫుట్బాల్ పోటీలలో పాల్గొనే ఉమ్మడి జిల్లా జట్టు శిక్షణ శిబిరం గత 5 రోజుల నుండి చర్లపల్లి విపస్య హైస్కూల్లో నిర్వహిస్తున్నారు.ఈ సందర్భంగా ఆదివారం సాయంత్రం శిక్షణ శిబిరాన్ని ఉమ్మడి జిల్లా ఫుట్బాల్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి బొమ్మపాల గిరిబాబు ఆధ్వర్యంలో అసోసియేషన్ సభ్యులు సందర్శించి మాట్లాడుతూ రాష్ట్రస్థాయి పోటీలకు పటిష్టమైన ఉమ్మడి జిల్లా జట్టును సెలెక్ట్ చేసి పంపిస్తున్నామని విజేతలుగా నిలవాలని క్రీడాకారులకు సూచించారు. అసోసియేషన్ ఉపాధ్యక్షురాలు దగ్గుపాటి విమల మాట్లాడుతూ శిక్షణ శిబిరాలను ఉపయోగించుకుని మంచి క్రీడాకారులుగా తయారై జిల్లాకు పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఫుట్బాల్ కోచ్ లు కందికట్ల దాసు, మద్ది కర్ణాకర్, సునీత ప్రవీణ్, ప్రశాంత్, డాక్టర్ ఓరుగంటి శ్రీనివాస్, హుస్సేన్, డాక్టర్ హరి చరణ్, తదితరులు పాల్గొన్నారు.



## డోలారోహణ కార్యక్రమంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే వీరేశం

**చిట్యాల,విశాలభారతి:** చిట్యాల మండలం వట్టిమర్తి గ్రామానికి చెందిన పార్టీ యువజన నాయకులు బెల్లి సైదులు కుమారుడి డోలహోరణ కార్యక్రమంలో నకిరేకల్ మాజీ శాసనసభ్యులు ఉద్దీపన ఫౌండేషన్ చైర్మన్ వేముల వీరేశం పాల్గొని చిన్నారిని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ సీనియర్ నాయకులు నర్రా మోహన్ రెడ్డి, స్థానిక సర్పంచ్ బుర్రి రవిందర్ రెడ్డి, ఉప సర్పంచ్ సాగర్ల నరేశ్, నాయకులు బట్టు ఐలేష్, కృష్ణ, పరమేష్, పాల్గొన్నారు.





# గ్రామీణ వైద్యులు వైద్య వృత్తి గౌరవాన్ని కాపాడాలి..

- **నూతన కమిటీ ప్రమాణ స్వీకారోత్సవంలో**
- **గ్రామీణ వైద్యుల సంఘం జిల్లా అధ్యక్షుడు లక్ష్మి నరసయ్య.**

**నడిగూడెం,విశాలభారతి:** గ్రామీణ ప్రాంతాలలో వైద్యవృత్తిని కొనసాగిస్తున్న గ్రామీణ వైద్యులు వైద్య వృత్తి గౌరవాన్ని నిలబెట్టే విధంగా వ్యవహరించాలని గ్రామీణ వైద్యుల సంఘం జిల్లా అధ్యక్షులు లక్ష్మి నరసయ్య అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో గల కొల్లు కోటయ్య మెమోరియల్ ఫంక్షన్ హాల్ నందు గ్రామీణ వైద్యుల సంఘం మండల అధ్యక్షుడు ఎ శ్రీ రాములు అధ్యక్షతన గ్రామీణ వైద్యుల సమావేశం నిర్వహించినారు. సమావేశము నందు ఇటీవల నూతనంగా ఎన్నుకున్న గ్రామీణ వైద్యుల సంఘం మండల కమిటీ తో ప్రమాణ స్వీకారం చేయించారు.

ప్రమాణ స్వీకారానికి ముఖ్యఅతిథిగా ఖమ్మం కార్తికేయ హాస్పిటల్ డాక్టర్ ప్రసాద్ హాజరై మాట్లాడుతూ తమ వైద్యశాల నందు అన్ని రకాల వైద్య సేవలు అందుబాటులో ఉన్నాయని గ్రామీణ వైద్యులు ఉపయోగించుకోవాలని కోరారు.జిల్లా అధ్యక్షుడు మాట్లాడుతూ వర్షాకాలంలో వచ్చే సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలకు వైద్యం అందించే విషయంలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. గ్రామీణ వైద్యుల సమస్యల పట్ల జిల్లా కమిటీ ఎప్పుడు అందుబాటులో ఉంటుందని ఎలాంటి సమస్యలు తమ దృష్టికి తీసుకురావాలని తెలిపారు.ఈ సందర్భంగా ఇటీవల మృతి చెందిన ప్రముఖ కళాకారుడు,ప్రజా యుద్ధ నౌక గద్దర్ కు సమావేశంలో రెండు నిమిషాలు మౌనం పాటించి నివాళులర్పించారు.

ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి రాజేందర్, జిల్లా కార్యవర్గ సభ్యులు, నూతనంగా ఎన్నికైన మండల కమిటీ ఉపాధ్యక్షులు నాగభూషణం, ప్రధాన కార్యదర్శి సైదులు, కోశాధికారి వి సైదులు, వర్కింగ్ ప్రెసిడెంట్ నాగేశ్వరరావు, ఆర్గనైజింగ్ సెక్రటరీ గురుస్వామి, గ్రామీణ వైద్యులు పాల్గొన్నారు.



## సీసీ రోడ్డు పనులను ప్రారంభించిన జెడ్పీటీసీ బండి వెంకట్ రెడ్డి

**మహబూబాబాద్, విశాలభారతి:** మహబూబాబాద్ జిల్లా కురవి మండలం గుండ్రాతి మడుగు గ్రామంలో రాష్ట్ర గిరిజన స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రివర్యులు సత్యవతి రాథోడ్ సి.డి.ఎఫ్ నిధుల నుండి మంజూరైన 15లక్షల సిసి రోడ్డును సర్పంచ్ జంగిలి హరి ప్రసాద్ అధ్యక్షతన ముఖ్యఅతిథి కురవి మండల జడ్పిటిసి బండి వెంకటరెడ్డి గుండ్రాతి మడుగు గ్రామంలోని గ్రామపంచాయతీ కార్యాలయం నుండి ఆటో అడ్డ వరకు పనులను ప్రారంభించడం జరిగినది. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు బస్వభవాని ఉపేందర్, ఎండి జాఫర్ ఖాన్, ఆసాదురాజు, ఆర్.బి.ఎస్ గ్రామ కో ఆర్డినేటర్ బస్వ శ్రీనివాస్, భారాస నాయకులు బండి అనిల్ రెడ్డి, బండి రవీందర్ రెడ్డి, జనగాం మల్లేష్, వేల్పుల ఉపేందర్, ఈర్ల కృష్ణ, కేతం రామన్న, పెద్దోజు వెంకట చారీ, పోసరపు పున్నయ్య, పత్తి నాగేశ్వరరావు, పోతుగంటి వెంకన్న, మలికంటి పాపయ్య యూత్ సభ్యులు ఎర్రబెల్లి లక్ష్మణ్, జమ్ముల విజయ్, చిలుముల నాగేష్ ,వేల్పుల లోకేష్ మరియు తదితరులు పాల్గొన్నారు.



## బోనమెత్తిన మంత్రి ఎర్రబెల్లి

**అందరికీ సకల శుభాలు జరగాలని కోరుకున్నా**

**పాలకుర్తి,విశాలభారతి:** జనగామ జిల్లా పాలకుర్తి నియోజకవర్గ కేంద్రంలో బోనాల పండుగ సందర్భంగా రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి గ్రామీణ మంచినీటి సరఫరా శాఖల మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు పాలకుర్తి ఊరి దేవత పోషమ్మ తల్లికి ప్రత్యేక పూజలు చేశారు. పోతురాజుల విన్యాసాలతో డప్పు చప్పుల్లతో శివసత్తుల పూనకాలతో అంగరంగ వైభవంగా మహిళలతో కలిసి బోనాల ఉత్సవాలలో పాల్గొన్నారు. ఈ సందర్భంగామంత్రి ఎర్రబెల్లి మాట్లాడుతూ.. "పోచమ్మ తల్లి బోనాల పండుగకు నేను ప్రతి సారి హాజరవుతూ అమ్మవారిని దర్శించుకోవడం పుణ్యప్రదం. అమ్మవారి చల్లని చూపుల దయ వల్ల మీ ఆశీర్వాదంతో ఎమ్మెల్యే అయి మంత్రిని అయ్యాను. సమైక్య పాలనలో మన ప్రాంతాన్ని ఎవరు పట్టించుకోలేదు. రాష్ట్రం వచ్చాక సీఎం కేసిఆర్ ఆశీస్సులతో టూరిజం కారిడార్ పనులు జరుగుతున్నాయి.పాలకుర్తి సోమన్న, ఊరి దేవతల ఆశీస్సుల వల్లే మన ప్రాంతాన్ని అభివృద్ధి చేస్తున్న సీఎం కేసీఆర్ కి మనమంతా రుణపడి ఉండాలి. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ వీరమనేని యాకాంతరావు, ఉప సర్పంచ్ తారాల చంద్రబాబు, ఎంపీటీసీలు, వార్డ్ మెంబర్లు, స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, ప్రజలు, బోనమెత్తిన మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



## బోనాల పండుగలో పాల్గొన్న ఝాన్సీ రెడ్డి

**మహిళలతో కలిసి బోనమెత్తిన ఝాన్సీ రెడ్డి**

**పాలకుర్తి,విశాలభారతి:** పాలకుర్తి మండల కేంద్రంలో పోచమ్మ తల్లి బోనాల పండుగ సందర్భంగా గ్రామ ప్రజలు పోచమ్మ తల్లికి బోనాలు సమర్పించి మొక్కులు చెల్లించారు. ఈ మేరకు ప్రజలందరూ పిల్ల పాపలతో, పాడిపంటలతో సుభిక్షంగా ఉండాలని పాలకుర్తి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి హనుమండ్ల ఝాన్సీ రెడ్డి మొక్కులు చెల్లించారు. ఆమెతో పాటు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు గ్రామ ప్రజలు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## పేదవారి కుటుంబానికి అండగా పిల్లుట్ల రఘు

**నేరేడుచర్ల,విశాలభారతి:** నేరేడుచర్ల పట్టణ కేంద్రంలోని అంబేద్కర్ కాలనీలో నిరుపేద కుటుంబానికి చెందిన కొమ్ము రాజా గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతు ఇటీవల మృతి చెందారు.ఈ సందర్భంగా విషయం తెలుసుకున్న ఓజో ఫౌండేషన్ సభ్యులు ,తమ్మిశెట్టి రాజేష్,కొమ్ము వంశీ ఇరువురు కలిసి ఓజో ఫౌండేషన్ చైర్మన్ హుజూర్నగర్ ఎమ్మెల్యే అభ్యర్థి పిల్లుట్ల రఘును సంప్రదించగా వారు వెంటనే మానవతా దృక్పథంతో స్పందించి,ఓజో ఫౌండేషన్ హుజుర్నగర్ నియోజకవర్గ ఇంచార్జ్ కుక్కల వెంకన్నను పంపించి, ఆర్థిక పరిస్థితి బాగాలేని వారి కుటుంబానికి అండగా ఆర్థిక సహాయం అందించారు. కుక్కల వెంకన్న మాట్లాడుతూ పిల్లుట్ల రఘు ఓజో ఫౌండేషన్ ద్వారా పలు సేవా కార్యక్రమాలు చేస్తూ,సామాన్య ప్రజలను ఆదుకుంటూ వారికి విద్యా వైద్యం,ఆర్థికంగా ఆదుకుంటూ హుజూర్నగర్ నియోజకవర్గంలోనే గుర్తింపు తెచ్చుకున్న ఓ సాధారణ మధ్య తరగతి కుటుంబం నుంచి వచ్చిన వ్యక్తి పిల్లుట్ల రఘు అన్నారు.ఎల్లవేళలా సామాన్య ప్రజల బ్రతుకుల్లో చిరునవ్వు కోసమే పిల్లుట్ల రఘు రాజకీయరంగ ప్రవేశం చేశాడని, నిస్వార్థ సేవ తన లక్ష్యమని,ఇటువంటి మంచి మనసున్న వ్యక్తిని రాబోవు ఎలక్షన్లలో ఎమ్మెల్యేగా గెలిపించుకొవాలన్నారు.



## కార్మికునికి అండగా నిలిచిన సీఐటీయూ కార్మికులు

**దేవరుప్పుల,విశాలభారతి:** మండల కేంద్రానికి చెందిన సియాటియు కార్మికుడు,గ్రామ కారోబార్ ఎడవెల్లి వెంకట్ రెడ్డి అమ్మగారు ఎడవెల్లి కౌసల్య(80) నిన్న సాయంత్రం మరణించగా విషయం తెలుసుకున్న మండల తోటి సీఐటీయూ కార్మికులు ఆదివారంఆమె మృతదేహాన్ని సందర్శించి పూలమాల వేసి నివాలుళర్పించి మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించారు.అనంతరం సీఐటీయూ మండల అధ్యక్షుడు బస్వ రామ చందర్ అధ్వర్యంలో ఆమె కుటుంబానికి 10 వేల రూపాయలు ఆర్థిక సహాయాన్ని అందజేశారు.ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు బత్తిని వెంకన్న,గ్రామ పంచాయతీ కార్మికులు ఉప్పలయ్య,పరిషరాములు,ఐలయ్య,ప్రతాప్,తదితరులు పాల్గొన్నారు.



## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన మంత్రి ఎర్రబెల్లి

**దేవరుప్పుల, విశాలభారతి:** దేవరుప్పుల మండలం, సింగరాజుపల్లి గ్రామానికి చెందిన బిఆర్ఎస్ సీనియర్ నాయకులు ధరావత్ లాలు ఇటీవల అనారోగ్యంతో మరణించగా ఆదివారం వారి ఇంటికి వెళ్లి మృతుడి చిత్రపటానికి వెళ్లి పూలమాల వేసి నివాళులర్పించి కుటుంబ సభ్యలను ఓదార్చి తన ప్రగాఢ సానుభూతిని తెలిపిన 'రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ మంచినీటి సరఫరా శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు'. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ కత్తుల. విజయ్ కుమార్ రెడ్డి, గ్రామ సర్పంచ్ గోపాల్ దాస్ మల్లేష్, గ్రామ కమిటీ అధ్యక్షులు మేకపోతుల.నరసింహ, అన్నారపు యాదగిరి, దయాకర్ రెడ్డి, కూతాటి నరసింహ, భీఆర్ఎస్ మండల పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, పార్టీ కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.



# పాలకుర్తిలో తిరంగా ర్యాలీ

**పాలకుర్తి,విశాలభారతి:** దేశ ప్రధాని నరేంద్ర మోడీ పిలుపుమేరకు ఆదివారం పాలకుర్తిలో బిజెపి ఆధ్వర్యంలో జాతీయ జెండా చేతబట్టి తిరంగా ర్యాలీ నిర్వహించారు. పాలకుర్తి పట్టణంలోని రాజీవ్ చౌరస్తా నుండి గుడివాడ చౌరస్తా మీదుగా నియోజకవర్గ పార్టీ ఆఫీస్ కేంద్రం వరకు భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు లేగ రామ్మోహన్ రెడ్డి, పెదగాని సోమయ్య , పాలకుర్తి నియోజకవర్గం కన్వీనర్ పుసాల శ్రీమాన్ జాయింట్ కన్వీనర్ కోటేశ్వరరావు , జిల్లా ఉపాధ్యక్షులు దొంగరి మహేందర్ కార్యదర్శులు మెడపల్లి సోమన్న మండల అధ్యక్షులు కమ్మగాని శ్రీకాంత్ గౌడ్ , పులివెందుల ఉపేందర్ భాగాల నవీన్ రెడ్డి, పాలకుర్తి నాయకులు నిరంజన్ రెడ్డి , మారం రవికుమార్ దుంపల సంపత్, పెనుగొండ సోమేశ్వర్, కుదురు మహేందర్ , ప్రతాప్ తదితరులు పాల్గొన్నారు.



## పాడి రైతులకు పాల క్యాన్ల పంపిణీ

**రామన్నపేట,విశాలభారతి:** రామన్నపేట మండలం జనం పెల్లి గ్రామంలో నల్గొండ రంగారెడ్డి మదర్ డైరీ డైరెక్టర్ మందడి ప్రభాకర్ రెడ్డి సొంత డబ్బులతో పాడి రైతులకు పాల క్యాన్లు పంపిణీ చేయడం జరిగింది.ఈ కార్యక్రమం పాడి రైతులు హర్షం వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో చైర్మన్ బండ పులేందర్ రెడ్డి స్థానిక సర్పంచ్ రేఖ యాదయ్య ఎంపిటిసి వేమవరం సుధీర్ బాబు నాయకులు పోషబోయిన మల్లేశం బండ దామోదర్ రెడ్డి జంగిరి నరసింహ కోళ్ల రామకృష్ణ బండ ఉపేందర్ రెడ్డి గారు గోగు వెంకటేశం పోషబోయిన నరసింహ చొప్పరి మల్లేశం ఎర్రబోయిన యాదయ్య పోషపోయిన చిన్న నరసింహ గోగు శ్రీశైలం నక్క సత్తయ్య నక్క రాములు నల్ల సైదులు చిలుముల రవీందర్ రెడ్డి మేడబోయిన సైదులు వంగాల ఎల్లయ్య వీరబోయిన సత్తయ్య మరియు పాటి రైతులు గ్రామస్తులు తదితరులు పాల్గొనడం జరిగింది.



## ధర్మారంలో ముత్యాలమ్మ అమ్మవారికి ఘనంగా బోనాలు

**విశాలభారతి,అడ్డగూడూరు:** అడ్డగూడూరు మండలం ధర్మారం గ్రామంలో ముత్యాలమ్మ అమ్మవారికి ఘనంగా బోనాలు సమర్పించిన ధర్మారం గ్రామ ప్రజలు ధర్మారం గ్రామ సర్పంచ్ శ్రీమతి శీలం జ్యోతి రాములు గ్రామ ఉపసర్పంచ్ మేకల సుజాత జగన్ వారి ఆధ్వర్యంలో ఘనంగా అమ్మవారికి ఘనంగా బోనాలు సమర్పించారు. అమ్మవారు దీవెనలతో గ్రామ ప్రజలు సుఖ సంతోషాలతో పిల్లా పాపలతో భోగభాగ్యాలతో చల్లగా వర్ధిల్లాలని మనసారా అమ్మవారిని కోరుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ యువత తదితరులు పాల్గొన్నారు.

## పలు సమస్యలపై బీఎస్పీ నాయకుల సమావేశం

**మణుగూరు విశాల భారతి :** బీఎస్పీ రాష్ట్ర కార్యాలయం హైదరాబాద్ లో ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ని కలిసి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా లోని రాజకీయాలు పలు సమస్యలపై బీఎస్పీ నాయకులు చర్చించారు. తుడుం దెబ్బ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ముక్తిరాజు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ నేతృత్వంలో బిఎస్పి పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. ఆర్. ఎస్. ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో బీఎస్పీ నాయకులు కార్యకర్తలు ప్రతి నిత్యం ప్రజల్లో తిరుగుతూ ప్రతి గ్రామాన్ని సందర్శిస్తూ ప్రజల అవసరాలను తెలుసుకుంటూ వారికి బీఎస్పీ చేదోడు వాదోడుగా ఉంటుందన్నారు.ఈ కార్యక్రమంలో నల్లగట్ల రఘు జిల్లా ఇంచార్జ్, ఇర్పా రవి జిల్లా అధ్యక్షుడు, పినపాక నియోజకవర్గం ఇంచార్జ్ అల్లం కోటి, పినపాక నియోజకవర్గం ప్రధాన కార్యదర్శి పునెం నరేష్, తెలంగాణ రాష్ట్ర తుడుం దెబ్బ ప్రధాన కార్యదర్శి ముక్తి రాజు తదతరులు పాల్గొన్నారు..





## యాదాద్రి జిల్లా అధ్యక్షుని కలిసిన మాజీ ఎంపీటీసీ

**వంగాల అశోక్ గౌడ్**

**వలిగొండ,విశాలభారతి:** యాదాద్రి భువనగిరి జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షునిగా నూతనంగా నియమితులైన అందేం సంజీవరెడ్డి ని ఆదివారం మాజీ ఎంపిటిసి వంగాల అశోక్ గౌడ్, రాష్ట్ర ఓబీసీ కాంగ్రెస్ కమిటీ వైస్ ఛైర్మన్ తిరుపతి రవీందర్ లు మర్యాద పూర్వకంగా కలిసి సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు సంజీవరెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు కష్టపడి పనిచేసి కాంగ్రెస్ పార్టీ పూర్వ వైభవానికి కృషి చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో డీసీసీ మాజీ కార్యదర్శి నల్ల నరేందర్ రెడ్డి, జిల్లా ఓబీసీ నాయకులు ఆవుల యేసు, జిల్లా యువజన కాంగ్రెస్ నాయకులు తొర్పునూర్ శ్రీకాంత్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు

## నీలం మధుకు పటాన్ చెరు బీఆర్ఎస్ టిక్కెట్ ఇవ్వాలి

**జిన్నారం మండల ఎన్ఎంఆర్ యువసేన**





**పటాన్ చెరువిశాలభారతి:** వచ్చే ఎన్నికల్లో పటాన్ చెరు బీఆర్ఎస్ టికెట్ నీలం మధు ముదిరాజ్ కు కేటాయించాలని జిన్నారం మండల ఎన్ఎంఆర్ యువసేన కోరింది. ఆదివారం జిన్నారం మండల పరిధిలోని ఎన్ఎస్ఆర్ ఫంక్షన్ హాల్లో ఎన్ఎంఆర్ యువసేన యువత అధ్వర్యంలో ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. నీలం మధుకు బీఆర్ఎస్ టికెట్ ఇవ్వాలని సమావేశంలోఎన్ఎంఆర్ యువసేన యువత ఏకగ్రీవంగా తీర్మానం చేశారు. పటాన్ చెరు నియోజకవర్గంలో బీసీ నేత నీలం మధు ముదిరాజ్ గెలుపు కోసం అన్ని విధాలా సిద్ధంగా ఉన్నామని స్పష్టం చేశారు. నీలం మధును ఆదర్శంగా తీసుకుని నియోజకవర్గంలో అనేక సేవా కార్యక్రమాలు ఎన్ఎంఆర్ యువసేన ద్వారా నిర్వహిస్తున్నామని తెలిపారు. నియోజకవర్గ ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి వారి కష్టసుఖాల్లో పాలుపంచుకుంటున్న నీలం మధు ముదిరాజ్ ఎమ్మెల్యే టికెట్ కేటాయిస్తే ఆశీర్వదించి గెలిపించుకుంటారని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జిన్నారం మండల పరిధిలోని వివిధ గ్రామాల ఎన్ఎంఆర్ యువసేన సభ్యులు, యువకులు, తదితరులు పాల్గొన్నారు.



ఉమ్మడి నల్గొండ జిల్లాలోని మాజీ మంత్రి ఎలిమినేటి ఉమా మాధవరెడ్డి.. జడ్పీ చైర్మన్ సందీప్ రెడ్డిని ఆదివారం టిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు అనిల్ కుమార్ రెడ్డి కలసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.




## ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఉచితంగా వైద్య శిబిరం

**శేరిలింగంపల్లి,విశాలభారతి:** హఫీజ్ పేట్ డివిజన్ పరిధిలోని ఇంజనీర్స్ ఎన్క్లేవ్ కమ్యూనిటి హాల్లో నల్లగండ్ల సిటిజెన్ హాస్పటల్,సౌజన్యంతో ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కన్వీనర్ తాడిబోయిన రామస్వామి యాదవ్ ఆధ్వర్యంలో ఆదివారం ఉదయం 9గంటల నుండి మధ్యాహ్నం వరకు ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేశారు.ఈ శిబిరంలో ఎత్తు, బరువు,రక్తపోటు,షుగర్,పల్స్, కంటి,దంతపరీక్షలతో పాటు ఈసీజీ ఇతర వైద్య పరీక్షలు నిర్వహించారు.డాక్టర్ తహా జనరల్ ఫిజిషియన్,డాక్టర్ అక్షయ డెంటల్,శివ ఆప్తమాలజిస్ట్, రోగులకు వివిధ చికిత్సలను అందించి తమ వైద్య సేవలు అందించారు. అనంతరం వారు మాట్లాడుతూ మారిన జీవనశైలిలో పర్యావరణంలో వస్తున్న అనేక మార్పులవల్ల అనేక వ్యాధులకు గురవుతున్నారు. ఆరోగ్యమే మహాభాగ్యం కనుక కొన్ని జాగ్రత్తలు తీసుకుంటే మన ఆరోగ్యం మన చేతుల్లోనే ఉంటుందని తెలిపారు. ప్రతిఒక్కరు నిత్య వ్యాయామం, మెడిటేషన్,యోగ, ధ్యానము,కనీసం 40 నిమిషాలు నడక చేయాలన్నారు.సాధ్యమైనంత వరకు తాజా ఆకుకూరలు, సీజనల్ ఫ్రూట్స్,పాలు, పాలఉత్పత్తులు,చేపలు, గ్రుడ్లు,తృణధాన్యాలు,డ్రై ఫ్రూట్స్ వంటి పౌష్టికాహారం తీసుకొని,ఆరోగ్యం కాపాడుకోవాలని తెలిపారు. సాధ్యమైనంత మేరకు ఆల్కహాల్, పొగాకు,పొగాకు ఉత్పత్తులు,ఇతర మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండి ఆరోగ్యాన్ని పరిరక్షించుకోవాలని తెలిపారు. అనారోగ్యంగా ఉంటే, అశ్రద్ధ చేయకుండా, వెంటనే వైద్యులను సంప్రదించి,వారి సూచనలు,సలహాలు పాటించి ఆరోగ్యాన్ని సంరక్షించుకోవాలని సూచించారు. మనం తీసుకొనే ఆహారం విషయంలో సమయ పాలన పాటించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ నాయకులు ఆంజనేయ రాజు, కరుణాకర్ గౌడ్, చంద్రశేఖర్ మరియు ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు విష్ణు ప్రసాద్, జనార్ధన్, శివ రామిరెడ్డి, అమ్మయ్య చౌదరి, రామిరెడ్డి (సీనియర్ సిటిజెన్ ఫోరమ్ అధ్యక్షుడు) తదితరులు పాల్గొన్నారు. హాస్పిటల్ ప్రతినిధులు జాకీర్ హుస్సేన్, హరీష్ పాల్గొన్నారు.ఈ శిబిరంలో 102 మందికి వైద్యసేవలు అందించారు.



## బీసీ బంధు ముఖ్యమంత్రి కేసీఆర్

- రామచంద్రపురం కార్పొరేటర్ పుష్ప నగేష్
- లబ్ధిదారులకు బీసీ బంధు చెక్కుల పంపిణీ

**పటాన్ చెరువిశాలభారతి :** ముఖ్యమంత్రి కేసీఆర్ బీసీ బంధువు అని రామచంద్రపురం కార్పొరేటర్ బూరుగడ్డ పుష్ప నగేష్ అన్నారు. రామచంద్రపురం డివిషన్ లబ్ధిదారులకు మంజూరైన చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ పుష్ప మాట్లాడుతూ వెనుకబడిన కులవృత్తుల వారి అభ్యున్నతికి కెసిఆర్ ప్రభుత్వం పాటుపడుతుందన్నారు. లక్ష నగదు చేయుతతో ముఖ్యమంత్రి కెసిఆర్ బీసీ సంక్షేమానికి పెద్దపీట వేస్తున్నారని చెప్పారు. కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ తొంట అంజయ్య, సర్కిల్ అధ్యక్షుడు పరమేష్, టౌన్ ప్రెసిడెంట్ ఆలూరి గోవింద్, గడ్డం కుమార్, రవి, సీఎం మల్లేష్, మంగలి మణయ్య, మంగలి జగన్, చాకలి సాయి కిరణ్, వడ్ల శ్రీను, వడ్ల ఉదయ్ కుమార్, మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.



## పిఎన్ఆర్ టౌన్ షిప్ సమస్యలను పరిష్కరించండి

**ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డికు పిఎన్ఆర్ టౌన్ షిప్ సొసైటీ వినతి**

**పటాన్ చెరు,విశాలభారతి:** పిఎన్ఆర్ టౌన్ షిప్ కాలనీలో నెలకొన్న సమస్యల పరిష్కారం కోసం చొరవ చూపాలని ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డిని పిఎన్ఆర్ టౌన్ షిప్ కార్యవర్గ సభ్యులు కోరారు. పటాన్ చెరు మండలం ఇంద్రేశం గ్రామపంచాయతీలో గల పిఎన్ఆర్ టౌన్ షిప్ నూతన కార్యవర్గ సభ్యులు ఆదివారం పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కాలనీలో నెలకొన్న సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. పిఎన్ఆర్ టౌన్ షిప్ లో సిసి రోడ్లు, డ్రైనేజ్ సమస్యలతో పాటు ఇతర సమస్యలను పిఎన్ఆర్ టౌన్ షిప్ అధ్యక్షులు నల్లనాగుల మురళి ఎమ్మెల్యే దృష్టికి తీసుకొచ్చారు. ఈ సందర్భంగా మురళి మాట్లాడుతు కాలనీ సమస్యల పరిష్కారం కోసం ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి సానుకూలంగా స్పందించారని తెలిపారు. టౌన్ షిప్ ఉపాధ్యక్షులు విక్రమ్, ప్రధాన కార్యదర్శి నాగరాజు, కోశాధికారి భరత్, ఆర్గనైజింగ్ సెక్రెటరీ శ్రీనివాస్, వెంకటకృష్ణ, బి. శ్రీనివాస్ పాల్గొన్నారు.



## పిఏసిఎస్ భవన నిర్మాణ పనులను పరిశీలించిన ఎమ్మెల్యే జీఎంఆర్

**పటాన్ చెరు,విశాలభారతి:** పటాన్ చెరు మండలం ముత్తంగి గ్రామ పరిధిలో నూతనంగా నిర్మిస్తున్న ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం భవన నిర్మాణ పనులను ఆదివారం ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి పరిశీలించారు. నూతన భవనం నిర్మాణం పూర్తయితే రైతులకు మెరుగైన సేవలు అందుబాటులోకి వస్తాయని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఉపేందర్, పాక్స్ చైర్మన్ బిక్షపతి, సీనియర్ నాయకులు శ్రీనివాస్, శ్రీనివాస్ రెడ్డి, యాదయ్య, డైరెక్టర్లు, బి ఆర్ ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షులు రామ కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.




## సామాజిక సేవా పురస్కారం అందుకున్న మెట్టు శ్రీధర్

**పటాన్ చెరువిశాలభారతి :** నవభారత్ నిర్మాణ్ యువసేన అధ్యక్షుడు, మెట్రో రైల్ సాధన సమితి సభ్యుడు మెట్టు శ్రీధర్ సామాజిక సేవా పురస్కారం అందుకున్నారు. అంతర్జాతీయ యువజన దినోత్సవాన్ని పురస్కరించుకుని రోటరి క్లబ్ ఆఫ్ మంజీర సంగారెడ్డి వారు నిర్వహించిన కార్యక్రమంలో మెట్టు శ్రీధర్ ను పురస్కారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయనకు సన్మానించారు. పురస్కార అందుకున్న సందర్భంగా శ్రీధర్ మాట్లాడుతూ యువత సమాజ సేవలో ముందుండాలని కోరారు. స్వామి వివేకానంద, సుభాష్ చంద్రబోస్ లాంటి మహనీయులను ఆదర్శంగా తీసుకుని ముందుకు సాగాలని సూచించారు. సమజానికి ఎంతో కొంత మేలు చేసేవిధంగా ఈ నవ భారత నిర్మాణంలో భాగస్వాములు కావాలని మెట్టు శ్రీధర్ పిలుపునిచ్చారు. తాను మెట్రో రైల్ సాధన ఉద్యమంలో చురుకుగా పాల్గొన్న విషయాన్ని రోటరి క్లబ్ వారు గుర్తించడం పట్ల మెట్టు శ్రీధర్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రోటరి క్లబ్ అధ్యక్షుడు నాగిరెడ్డి, సెక్రటరి కిషన్, పూసల లింగా గౌడ్, అడ్వకేట్ దేవి, లెక్చరర్ సునిత, సంస్థ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## పేదలకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇవ్వాలి

**ఆల్ ఇండియా ముదిరాజ్ కోఫ్లీ ఎగ్జిక్యూటివ్ నెంబర్ పొట్లకాయల వెంకటేశ్వర్లు ముదిరాజ్.**



**హైదరాబాద్,విశాలభారతి:** రాష్ట్రంలో బిఆర్ఎస్ ప్రభుత్వం ప్రకటించిన విధంగా పేదలకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు వెంటనే ఇవ్వాలని ఆల్ ఇండియా ముదిరాజ్ కోఫ్లీ ఎగ్జిక్యూటివ్ నెంబర్ పొట్లకాయల వెంకటేశ్వర్లు ముదిరాజ్ డిమాండ్ చేశారు. పేద ప్రజలకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు నిర్మించి పంపిణీ చేయాలని డిమాండ్ చేస్తూ ఇందిరాపార్కు ధర్నాచౌక్లో భారతీయ జనతా పార్టీ రాష్ట్ర శాఖ ఆధ్వర్యంలో జరిగిన మహాధర్నా విజయవంతమైందని తెలిపారు. పేద ప్రజలకు సొంతింటి కల నెరవేర్చాలని బిజెపి పోరాడడం సంతోషంగా ఉందన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం, ముఖ్యమంత్రి కేసీఆర్ ఇచ్చిన హామీ మేరకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు నిర్మించి పేద ప్రజలకు లబ్ధిదారులకు అందించాలని కోరారు.





## అనారోగ్యంతో బాధపడుతున్న వ్యక్తికి ఎన్ఎంఆర్ చేయూత

**బొల్లారం మున్సిపాలిటీ, విశాల భారతి :** బొల్లారం మున్సిపాలిటీ పరిధిలోని బాలాజీ నగర్ లో నివాసముంటున్న కృష్ణయ్య అనారోగ్యంతో బాధపడుతున్నందున ఎన్ఎంఆర్ యువసేన చేయూత అందించింది. ఎన్ఎంఆర్ వ్యవస్థాపకులు నీలం మధు ముదిరాజ్ ద్వారా బొల్లారం మున్సిపల్ 6వ వార్డు కౌన్సిలర్ గుండ్ల సుజాత మహేందర్ రెడ్డి చేతుల మీదుగా పదివేల రూపాయలు వారి కుటుంబ సభ్యులకు ఆదివారం అందజేశారు. ఈ కార్యక్రమంలో కాలనీవాసులు ఉన్నారు.

## ఘనంగా బోనాల పండుగ

**నూతనకల్, విశాలభారతి:** నూతనకల్ మండల పరిధిలోని వివిధ గ్రామాలలో ఘనంగా బోనాల పండుగ నిర్వహించారు. గ్రామదేవతలకు ఎంతో భక్తి శ్రద్ధలతో మహిళలు బోనాలు సమర్పించారు. ప్రజలందరూ పాడి పశువులతో పంటలు బాగా పండి అందరు సుఖసంతోషాలతో ఉండాలని గ్రామ దేవతలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు .ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాలకు సంబంధించిన సర్పంచులు గ్రామ పెద్దలు పాల్గొని ఘనంగా బోనాల పండుగ నిర్వహించారు.





## మన ఇంటిపై జాతీయ జెండా ఎగరవేసి త్రివర్ణ పతాకాన్ని గౌరవించుకుందాం

- మాజీ కార్పరేటర్ బొబ్బ నవత రెడ్డి
- చందానగర్ డివిజన్ లో జాతీయ జెండాలను పంపిణీ చేసిన మాజీ కార్పొరేటర్ బొబ్బ నవత రెడ్డి.

**శేరిలింగంపల్లి,విశాలభారతి:** స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని నీటి నుంచి ఆగస్టు 15 వరకు ప్రతి ఇంటిపై జాతీయ జెండాను ఎగరవేసి త్రివర్ణ పతాకాన్ని గౌరవిద్దామని చందానగర్ మాజీ కార్పొరేటర్ బొబ్బ నవత రెడ్డి అన్నారు. అందులో భాగంగా జవహర్ నగర్ లో జాతీయ జెండాలను పలువురికి జాతీయ జెండాలను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ హార్ ఘర్ తిరంగా కార్యక్రమంలో భాగంగా ప్రతి ఒక్కరు వారి వారి ఇంటిపై త్రివర్ణ పతాకాన్ని ఎగురవేసి, స్వాతంత్ర దినోత్సవాన్ని ఘనంగా జరుపుకుందామని డివిజన్ ప్రజలకు పిలుపునిచ్చారు. స్వాతంత్ర పోరాటంలో ఎందరో మహానుభావులు తమ ప్రాణాలను తృణప్రాయంగా త్యాగాలను చేసి మనకు స్వాతంత్రాన్ని సంపాదించి పెట్టారన్నారు. ఈ మేరకు ప్రతి ఒక్కరు బాధ్యతగా భావించి హర ఘర్ తిరంగా కార్యక్రమంలో పాల్గొని స్వాతంత్ర సమరయోధులను స్ఫూర్తిగా తీసుకోవాలని వారి అడుగుజాడల్లో నడుస్తూ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు.

## ఘనంగా శ్రీ వైష్ణవ సేవ సంఘం ఆత్మీయ బందు సమ్మేళనం

**మేడిపల్లి,విశాలభారతి:** పీరిజాదిగుడా శ్రీవైష్ణవ సేవ సంఘము డిబిఆర్ గార్డెన్లలో ఆత్మీయ బందు సమ్మేళనం ఆదివారం నిర్వహించడం జరిగింది .ఈ కార్యక్రమంలో భాగంగా శ్రీనివాసా కళ్యాణం, కుంకుమార్చన నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ హరిశంకర్ రెడ్డి సంఘం అధ్యక్షులు కరుణాకర చార్యులు. ఉపాధ్యక్షులు మారింగంటి అరుణ్ స్వామి. ప్రధాన కార్యదర్శులు ఆరుట్ల రాజగోపాల్. శేషం సందీప్. ట్రెజరర్ వేణుగోపాలచార్యులు. డింగారి శేషాచార్యులు అప్పలాచార్యులు. జీయర్ రఘు పాల్గొన్నారు.





# సంస్కృతి,సంప్రదాయాలకు బోనాల పండుగ ప్రతీతి

- పట్టణ ప్రజాలపై ఊర ముత్యాలమ్మ కరుణ చూపాలి
- మంత్రి జగదీష్ రెడ్డి

**సూర్యాపేట,విశాలభారతి:** బోనాల పండుగ సంస్కృతి, సంప్రదాయాలను ప్రతిబింబింప చేస్తాయని రాష్ట్ర విద్యుత్ శాఖామంత్రి గుంటకండ్ల జగదీష్ రెడ్డి పేర్కొన్నారు.గ్రామ దేవతలను ఆరాధించి బోనాల పండుగను భక్తిశ్రద్ధలతో నిర్వహించుకోవడం శతాబ్దాల క్రితం మొదలైందని ఆయన చెప్పారు.అటువంటి అనవాయితీని కొనసాగిస్తూ క్రమశిక్షణ తో బోనాల పండుగ నిర్వహించుకుంటున్న సూర్యపేట పట్టణ ప్రజలకు మంత్రి జగదీష్ రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. సూర్యపేట పట్టణంలోనే అత్యంత ప్రాశస్త్యం కలిగిన ఊర ముత్యాలమ్మ బోనాల పండుగను పురస్కరించుకుని మంత్రి జగదీష్ రెడ్డి,ఆయన సతీమణి సునీతా జగదీష్ రెడ్డిలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆయన మీడియా తో మాట్లాడుతూ పట్టణ ప్రజలపై ఊర ముత్యాలమ్మ కరుణా కటాక్షాలు చూపాలని ప్రార్దించినట్లు వెల్లడించారు. ప్రకృతికి అనుకూలంగా బోనాల పండుగ నిర్వహిస్తున్నందున ఊర ముత్యాలమ్మ తో పాటు ప్రకృతి కరుణించి సకాలంలో వర్షాలు పడేలా చూడాలని కోరుకుంటున్నట్లు ఆయన తెలిపారు. పంటలు బాగా పండి ప్రజల ఆదాయం పెరగాలని ముత్యాలమ్మ తల్లికి విన్నవించుకున్నట్లు ఆయన చెప్పారు. తెలంగాణా సంస్కృతి సంప్రాదాయాలకు గ్రామ దేవతలను కొలుస్తూ బోనాల పండుగ నిర్వహించుకోవడం సంప్రదాయంగా వస్తుందన్నారు.అటువంటి సంప్రదాయాన్ని కొనసాగిస్తున్న ప్రజలను ఆయన అభినందించారు.





# తెలంగాణ అంతా ఒక్క కుటుంబం

- ఆ కుటుంబానికి తండ్రిలాంటి వ్యక్తి కేసిఆర్
- కేసిఆర్ రాక ముందు యెట్లుండే... కేసిఆర్ వచ్చిన తర్వాత యెట్లైంది....
- కాపు రైతన్నలు దయచేసి ఆలోచన చేయాలి
- గుండె మీద చేయి వేసుకొని ఆత్మ పరిశీలన చేసుకోవాలి
- కోనాపూర్ సభలో మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి

బాల్కొండ,విశాలభారతి:

బాల్కొండ నియోజకవర్గం కమ్మర్ పల్లి మండలంలో సుమారు 30 కోట్ల పలు అభివృద్ధి పనులకు రాష్ట్ర రోడ్లు భవనాలు శాఖ మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి శంకుస్థాపనలు చేశారు. కమ్మర్ పల్లి మండలం అమీర్ నగర్ వద్ద బిళ్యా నాయక్ తండా నుండి కమ్మర్ పల్లి అప్రోచ్ రోడ్ వరకు సింగిల్ లెన్ నుండి డబుల్ లైన్ బిటి రోడ్ గా మార్చుటకు 4.50 కోట్లతో పనులకు శంకుస్థాపన చేశారు.నర్సాపూర్ నుండి భూషణ్ రావు పేట వయా ఇనాయత్ నగర్,కొనాపూర్ బిటి రోడ్ డబుల్ లైన్ గా మార్చుతూ 6.20 కోట్లతో శంకుస్థాపన,నర్సాపూర్ నుండి భూషణ్ రావు పేట వయా ఇనాయత్ నగర్,కొనాపూర్ బిటి రోడ్ పునరుద్ధరణ 3.16 కోట్లతో శంకుస్థాపన,కొనాపూర్ నుండి ఆత్మాకూర్ రోడ్ ను నూతన సింగిల్ లైన్ బిటి రోడ్ గా మార్చుతూ 2.50 కోట్లతో పనులకు శంకుస్థాపన,రాళ్ళ వాగుపై రెండు చెక్ డ్యామ్ లు( చెక్ డ్యామ్ లు : 4.10 కోట్లు,3.97 కోట్లతో) నిర్మాణ పనులకు శంకుస్థాపన,23 లక్షలతో రాళ్లవాగు అలుగు స్పెషల్ రిపేర్స్ పనులకు శంకుస్థాపన,కొనాపూర్ నుండి కొత్త చేరు తండా వరకు 1.10 కోట్లతో బిటి రోడ్ పునరుద్ధరణ పనుల శంకుస్థాపన కార్యక్రమాల్లో మంత్రి పాల్గొన్నారు. అనంతరం కొనాపూర్ గ్రామంలో ఏర్పాటు చేసిన రైతు నాయకుడు స్వర్గీయ వేముల సురేందర్ రెడ్డి విగ్రహాన్ని ఆయన కుమారుడైన మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి రైతులతో కలిసి ఆవిష్కరణ చేశారు.కోనాపూర్ లో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో మంత్రి వేముల మాట్లాడుతూ బాల్కొండ నియోజకవర్గంలో అభివృద్ధి పనుల పరంపర కొనసాగుతుందని అందులో భాగంగా కమ్మర్ పల్లి మండలంలో అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టామని అన్నారు. ముఖ్యంగా చిన్న గ్రామమైన ఒక్క కోనాపూర్ లోనే కోట్ల రూపాయల నిధులతో అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేసుకోవడం సంతోషంగా ఉందన్నారు.ఇక్కడి రైతుల కోరిక మేరకు రాళ్ళ వాగు మీద రెండు చెక్ డ్యాంలు,డబుల్ లేన్ రోడ్ల శంకుస్థాపన చేసుకున్నామని అన్నారు.ఇంత అభివృద్ధి చేస్తున్న ఈ ప్రాంత గురడికాపు రైతన్నలు కొంత అసంతృప్తిగా ఉన్నారని మండల పార్టీ అధ్యక్షుడు దేవేందర్ తనతో అన్నాడని కానీ నియ్యత్ గా నా కాపు రైతన్నలు ఒకసారి ఆలోచన చేయాలని కోరారు.రైతు బాంధవుడు కేసిఆర్ రైతు బాధలు తెలిసిన వ్యక్తిగా 24 గంటలు రైతులకు ఉచిత కరెంట్ ఇస్తున్నారని నా కాపు రైతన్నలు తీరిక దొరికినప్పుడు దర్జాగా వెళ్లి కరెంట్ మోటార్ వేసుకొని పొలం పారించుకుంటున్నరని తెలిపారు. తెలంగాణ అంతా ఒక్క కుటుంబమని,ఆ కుటుంబానికి తండ్రిలాంటి వ్యక్తి కేసిఆర్ అని అన్నారు.ఎంత చేసినా కొంత మిగిలే ఉంటుంది. అది రానున్న రోజుల్లో కచ్చితంగా చేస్తాడని అన్నారు.పైసలకు ఇబ్బంది ఉన్నా ఏక కాలంలో 19వేల కోట్ల రైతు రుణమాఫీ నిర్ణయం తీసుకొని మరోమారు రైతుపై తన ప్రేమను చాటుకున్న వ్యక్తి కేసిఆర్ అని గుర్తు చేశారు.ఇంటికి ఏమి కావాల్నో ఇంటి పెద్దకు మాత్రమే తెలుసని,తెలంగాణ ప్రజలకు ఏమీ కావాల్నో కేసిఆర్ కు మాత్రమే తెలుసన్నారు.కేసిఆర్ కంటే బాగా తెలంగాణ ప్రజల బాగు కోసం ఎవరూ ఆలోచన చేయలేరని మంత్రి స్పష్టం చేశారు.కొంత మంది ఓట్ల రాజకీయం కోసం కేసిఆర్ ను విమర్శిస్తున్నారని మండిపడ్డారు.సంక్రాంతికి గంగిరెద్దుల వేషం వేసుకుని వచ్చినట్లు ఎలక్షన్లు రాంగానే కొంత మంది వచ్చి ఊర్ల మీద పడుతరని అట్లాంటి వారి పట్ల జాగ్రత్తగా ఉండాలని సూచించారు.రైతును అరిగోస పెట్టిన చేతి గుర్తోలు రైతు ధర్నా చేస్తున్నారు.ధరలు పెంచి పేదల కడుపుకొడుతున్న పువ్వు గుర్తోలు పేదల కోసం ధర్నా చేస్తున్నారు. హత్య చేసినోడే సానుభూతి తెలిపినట్టు విచిత్రంగా ఉందన్నారు.కాంగ్రెస్ పార్టీ రైతులకు 3గంటల కరెంట్ చాలు అంటున్నది.కేంద్రంలో ఉన్న బీజేపీ పార్టీ రైతుల మోటార్లకు మీటర్లు పెడతామంటున్నది. వీళ్ళు రైతులు,పేదల బాగు కోరుతారంటే మనం నమ్ముదామా అని రైతులను ఉద్దేశించి అన్నారు. కాంగ్రెస్,బీజేపీ నేతల మాటలు నమ్మిమోసపోతే మళ్ళీ గోస పడతాం,పాత రోజులే పునరావృతం అవుతాయన్నారు.పసుపు బోర్డు పేరుతో బాండ్ పేపర్ రాసిచ్చి రైతులకు అర్వింద్ బోడగుండు చూపెట్టిండని దుయ్యబట్టారు. కేసిఆర్ కంటే ముందు 10 ఏళ్లు ఉండి ఏమీ చేయని కాంగ్రెస్ ఇప్పుడు చేస్తుందంటున్న రేవంత్ రెడ్డి ఓ లఫంగా అని,ఇప్పుడు కేంద్రంలో అధికారంలో ఉండి ఏమీ చేయని గుండు అరవింద్ ఓ మోసకారి అని మంత్రి తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు.కేసిఆర్ రాక ముందు యెట్లుండే,కేసిఆర్ వచ్చిన తర్వాత యెట్లైంది.కాపు రైతన్నలు దయచేసి ఆలోచన చేయాలి,గుండె మీద చేయి వేసుకొని ఆత్మ పరిశీలన చేసుకోవాలని మంత్రి ఈ సందర్భంగా కోరారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు,బిఆర్ఎస్ శ్రేణులు, రైతులు, మహిళలు తదితరులు పెద్దయెత్తున పాల్గొన్నారు.



# ఘనంగా వాసవిమాత కుంకుమ పూజ

**చిట్యాల,విశాలభారతి:** చిట్యాల పట్టణ ఆర్య వైశ్య మహిళా విభాగం ఆధ్వర్యంలో స్థానిక శివాలయంలో వాసవిమాత కుంకుమ పూజా కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారికి కుంకుమ పూజలు ఒడిబియ్యం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి భారీగా మహిళలు హాజరై దిగ్విజయం చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా జిల్లా అధ్యక్షురాలు పందిరి గీత, మండల విబాగం అధ్యక్షురాలు పోల ధనమ్మ, జిల్లా నాయకురాలు బుద్ధ విమల, బోనాల పద్మ , పందిరి అర్చన మరియు జిల్లా ఆర్యవైశ్య సంఘం నాయకులు పాల్గొన్నారు.



# రాష్ట్రంలో మంచి రోజులు రాబోతున్నాయి

**షాద్ నగర్,విశాలభారతి:** రాష్ట్రంలో మంచి రోజులు రాబోతున్నాయని, కన్నతల్లిలాంటి కాంగ్రెస్ అధికారంలోకి రానుందని కాంగ్రెస్ పార్టీ కేశంపేట మండలాధ్యక్షుడు గూడ వీరేశం అన్నారు. ఆదివారం కేశంపేట మండలపరిధిలోని దత్తాయపల్లి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ గ్రామకమిటీని ఎన్నుకున్నారు. గ్రామకమిటీ అధ్యక్షుడుగా బాల్ రెడ్డి, ఉపాధ్యక్షునిగా నర్సింహ్మాను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు జగదీశ్వర్, కాంగ్రెస్ నాయకులు కరుణాకర్ రెడ్డి, రాంరెడ్డి,గిరియాదవ్, తుమ్మలగోపాల్,అర్జున్ లక్ష్మన్, భాస్కర్ గౌడ్,అనుమగల్ల రమేష్,రావుల పెంటయ్య,రాములు, రాజేందర్ రెడ్డి,లింగంయాదవ్, అంజయ్య,యాదయ్య,ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.



# శిల్పారామంలో ఘనంగా సంగీత సాహిత్య సమ్మేళనం

**శేరిలింగంపల్లి,విశాలభారతి:** మాదాపూర్ లోని శిల్పారామంలో వెంపటి లక్ష్మీ శ్రీనివాస శాస్త్రి మెమోరియల్ ట్రస్ట్ వ్యవస్థాపక అధ్యక్షులు వెంపటి లక్ష్మీనారాయణ శర్మ అద్వర్యం లో "శాస్త్ర సంగీత సాహిత్య సమ్మేళనం " తొమ్మిదొవ వార్షికోత్సవ సంబరాలను అట్టహాసంగా ప్రారంభించారు. అందులో భాగంగా వేదవతి ప్రభాకర్ శిష్య బృందం చే సంగీత లయ విన్యాసం రమ్య,తేజస్వి పాటలను ఆలపించారు. అనంతరం కీర్తి శేషులు పద్మవిభూషణ్ డాక్టర్ వెంపటి చిన్న సత్యం కుమార్తె చావలి బాలాత్రిపురసుందరి శిష్య బృందంచే కూచిపూడి నృత్య ప్రదర్శన ఆద్యంతం చూపరులను అలరించింది.ఈ కార్యక్రమానికి డాక్టర్ కోమల్ కపూర్ అత్యుతమ శాస్త్రవేత్త,చైర్మన్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ న్యూక్లియర్ ఫ్యూయల్ కాంప్లెక్స్ , డిపార్ట్మెంట్ అఫ్ అటామిక్ ఎనర్జీ,మాధవపెద్ది సురేష్, కళాబ్రహ్మ శిరోమణి డాక్టర్ వంశి రామరాజు,వేదవతి ప్రభాకర్,ముఖ్య అతిధులుగా విచ్చేసి కళాకారులను అభినందించి సన్మానించారు. వసంత స్వరజతి, బృందావన నిలయే, దేశభక్తి గీతం, మరకతమణిమయ, పరమపురుషుడు తదితర అంశాలను సౌమ్య, శ్రీయ, శశికళ, వైష్ణవి, అనన్య, అనురిత, ఇషితా, వెంకట్ దీక్షితులు ప్రదర్శించి మెప్పించారు.




# జర్నలిస్టులపై దాడులు ఖండిస్తున్నాం

- వేములపల్లి మండల జర్నలిస్టులకు టీఎస్ జే ఏ
- ఎల్లవేళలా అండగా ఉంటుంది
- రాష్ట్ర అధ్యక్షుడు కందుకూరి యాదగిరి

**సూర్యాపేట,విశాలభారతి:** రాష్ట్రవ్యాప్తంగా జర్నలిస్టులపై అక్కడక్కడ జరుగుతున్న దాడులను ఖండిస్తున్నామని తెలంగాణ స్టేట్ జర్నలిస్టు అసోసియేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు కందుకూరి యాదగిరి అన్నారు. ఆదివారం సాయంత్రం సూర్యాపేట జిల్లా కేంద్రంలో అసోసియేషన్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. అనంతరం సూర్యాపేటలో నిరసన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నల్లగొండ జిల్లా మిర్యాలగూడ నియోజకవర్గం వేములపల్లి మండల కేంద్రంలో ఎంతో కాలంగా జర్నలిస్టు వృత్తిని నమ్ముకొని వివిధ పత్రికల్లో చానల్లో పనిచేస్తున్న జర్నలిస్టులు తమకు ఇంటి స్థలం కావాలని సంబంధిత ప్రజాప్రతినిధులను ప్రభుత్వ అధికారులను విజ్ఞప్తి చేసి వారి నుండి అనుమతి తీసుకొని ఆర్డర్స్ జారీ చేసిన తర్వాత వారికి కేటాయించిన స్థలాన్ని చదును చేసుకుంటున్న క్రమంలో జర్నలిస్టుల పైన కొంతమంది దుండగులు రాళ్లదాడి చేయడం చంపుతామని బెదిరించడం అమానుషమన్నారు. మిర్యాలగూడ నియోజకవర్గం శాసనసభ్యుడు అదేవిధంగా వేములపల్లి మండల తహసిల్దారు సంబంధిత గ్రామ సర్పంచి అందరూ ఒప్పుకున్న అనంతరం ఇలాంటి దాడులు జరగడం అమానవీయ సంఘటనగా తాము చూస్తున్నామన్నారు. స్థానిక గ్రామాలకు చెందిన కొందరు వేములపల్లి మండల జర్నలిస్టులపై రాళ్ల దాడి చేయడానికి తాము తమ అసోసియేషన్ తరపున ముక్తకంఠంతో ఖండిస్తున్నామని తెలిపారు.ఈ సంఘటనకు వ్యతిరేకంగా నిరసిస్తూ ఆదివారం సూర్యాపేటలో నిరసన కార్యక్రమం చేపట్టామని వివరించారు. దాడి చేసిన వారిపైన కేసులు నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని అదేవిధంగా జర్నలిస్టులకు కేటాయించిన స్థలం వారికే ఇవ్వాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా ప్రతి జర్నలిస్టుకు తమ అసోసియేషన్ అండగా ఉంటుందని ముఖ్యంగా వేములపల్లి మండల జర్నలిస్టులకు తాము ఎల్లవేళలా అండగా ఉండి వారి తరపున పోరాటం చేస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ధూపాటి శ్యాంబాబు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మహమ్మద్ గౌస్ ఉమ్మడి నల్లగొండ జిల్లా అధ్యక్షుడు చిలుకల చిరంజీవి సూర్యాపేట జిల్లా కార్యదర్శి తప్పే అనిల్ తదితరులు పాల్గొన్నారు.




# ఆర్యవైశ్య కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి

- పట్టణంలో భారీ బైక్ ర్యాలీ
- సూర్యాపేట ఆర్యవైశ్య కార్పొరేషన్ సాధన సమితి నిర్వాహకులు కెక్కిరేని శ్రీనివాస్

**సూర్యాపేట,విశాలభారతి:** ఆర్యవైశ్య కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని సూర్యాపేట ఆర్యవైశ్య కార్పొరేషన్ సాధన సమితి నిర్వాహకులు కేక్కిరేణి శ్రీనివాస్ అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలో భారీ బైక్ ర్యాలీ నిర్వహించి గాంధీ విగ్రహం వద్ద మాట్లాడారు. తెలంగాణ ప్రభుత్వం 2018 ఎలక్షన్ మేనిఫెస్టోలో ఆర్యవైశ్యులకు కార్పొరేషన్ ఏర్పాటు చేస్తానని ఇంతవరకు ఏర్పాటు చేయకపోవడం శోచనీయమన్నారు.ఈ ఎలక్షన్ ముందు అయినా ఆర్యవైశ్య కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని, ముఖ్యమంత్రి కేసీఆర్, స్థానిక విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీష్ రెడ్డి, కలెక్టర్ కు విన్నవిస్తామని అన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో అతి పేద ఆర్యవైశ్యుల సమానత్వం కోసం ఆర్యవైశ్య కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని కోరుతున్నామని తెలిపారు. విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీష్ రెడ్డి ఆర్యవైశ్య కార్పొరేషన్ ఏర్పాటుకు కృషి చేయాలని కోరుతున్నామని అన్నారు. ఆర్యవైశ్య కార్పొరేషన్ ఏర్పాటుకు రాష్ట్రంలో ఉన్న ఆర్యవైశ్యులను కలుపుకొని ఆర్యవైశ్య కార్పొరేషన్ ఏర్పాటు చేసేంతవరకు ఉద్యమిస్తామని, కార్పొరేషన్ సాధించేవరకు పోరాడుతామని తెలిపారు.ఈ కార్యక్రమంలో కర్నాటి కిషన్, బొమ్మిడి లక్ష్మీనారాయణ, కలకోట లక్ష్మయ్య, బెలిదే శ్రీనివాస్, వెంపటి శబరీనాథ్, తల్లాడ చందన్, దయాకర్, కృష్ణయ్య, మల్లికార్జున్ తదితరులు పాల్గొన్నారు.



# మిత్రుల కుటుంబాలకు ఆర్థిక సహాయం

**చిట్యాల,విశాలభారతి:** మిత్రుల కుటుంబాలకు ఆర్థిక సాయం చేసి మానవత్వం చాటుకున్నారు తోటి మిత్రులు చిట్యాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 198990సం.లో 10వ తరగతి చదువుకున్న తమ తోటి మిత్రుడు జిట్ట సంజీవ అనారోగ్యంతో మృతి చెందడం జరిగిందటంతో వారి కుటుంబ సభ్యులను పరామర్శించి 10వేల రూపాయల ఆర్థిక సాయం అందజేశారు. అనంతరం మరొక మిత్రుడు కొసనం యాదగిరి అనారోగ్య సమస్యల తో బాధపడుతున్న విషయం తెలుసుకొని అతన్ని పరామర్శించి చికిత్స నిమిత్తం 10వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఇరుకుల్ల శ్రీనివాస్, మెండే వెంకన్న, చోల్లేటి ఓంప్రకాష్, మిట్టపల్లి కృష్ణ, సామ వెంకటరెడ్డి, సిలివేరు నర్సింహా, కోనేటి కృష్ణ పాల్గొన్నారు.



# ప్రజలకు వైద్యం అందుబాటులో ఉంచాలన్నదే కేసీఆర్ లక్ష్యం

- నూతన నూతన అంబులెన్స్ ప్రారంభోత్సవంలో
- ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్.

**నడిగూడెం,విశాలభారతి:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడ్డాక ప్రజలకు వైద్య సేవలు అందుబాటులో తెచ్చిన ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్ కే దక్కుతుందని కోదాడ శాసనసభ్యులు బొల్లం మల్లయ్య యాదవ్ అన్నారు. ఆదివారం మండల కేంద్రంలోలోని సామాజిక ఆరోగ్య కేంద్రం వద్ద ఇటీవల మండలంనకు కేటాయించిన నూతనంగా అంబులెన్స్ ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. తెలంగాణ ప్రభుత్వం వైద్య రంగానికి అధిక ప్రాధాన్యిస్తుందన్నారు. దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా జిల్లాకు ఒక వైద్య కళాశాల ఏర్పాటు చేయడమే నిదర్శనం అన్నారు. ప్రభుత్వ వైద్యశాలలో ప్రజల భాగస్వామ్యం పెరిగిందన్నారు. మండల కేంద్రంలో గల సామాజిక ఆరోగ్య కేంద్రంలో ప్రజలకు వైద్య సేవలు అందుబాటులో ఉండే విధంగా వైద్య సిబ్బంది 24 గంటలు అందుబాటులో ఉండాలని సూచించారు. ఈ సందర్భంగా నూతన అంబులెన్స్ లో వైద్య పరీక్షలు చేయించుకున్నారు. అనంతరం వైద్య శాలను పరిశీలించి సిబ్బందికి తగు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అధ్యక్షురాలు యాతాకుల జ్యోతి మధుబాబు సర్పంచ్ గడ్డం నాగలక్ష్మి మల్లేష్ యాదవ్, పిఎసిఎస్ చైర్మన్లు పుట్టా రమేష్ గోసుల రాజేష్,మండల రైతు సమన్వయ సమితి అధ్యక్షులు కాసాని వెంకటేశ్వర్లు, సమన్వయ కమిటీ సభ్యులు దేవబత్తిని సురేష్ ప్రసాద్, పాలడుగు ప్రసాద్, సర్పంచులు, మంచికంటి వెంక రెడ్డి యాతాకుల వీరస్వామి నాయకులు కాసాని వెంకన్న దాసరి శ్రీనివాస్ గార్లపాటి సురేందర్ రెడ్డి పాత కోట్ల నాగేశ్వరరావు దున్న సుధాకర్ కాసాని పుల్లయ్య జలీల్ అహ్మద్ బోనగిరి ఉపేందర్ మేకల గంగరాజు వీరబాబు వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# విద్యార్థులు బాగా చదివి ఉన్నత శిఖరాలను చేరుకోవాలి

- గోల్డ్ మెడల్ సాధించిన విద్యార్థిని అభినందించిన
- మంత్రి జగదీష్ రెడ్డి

**సూర్యాపేట,విశాలభారతి:** విద్యార్థులు బాగా చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని తెలంగాణ రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీశ్ రెడ్డి అన్నారు.సూర్యాపేట మండలం ఎర్కారం గ్రామానికి చెందిన చప్పిడి కృష్ణారెడ్డి మనవరాలు పులగం సాధిక కొద్దిరోజుల క్రితం ఎంటెక్ (సి వి ఆర్ ) కాలేజ్ హైదరాబాద్ లో గోల్డ్ మెడల్ సాధించడంతో ఆ విషయం తెలుసుకున్న మంత్రి జగదీశ్ రెడ్డి ఆదివారం ఆమెను సూర్యాపేట లోని ఆయన క్యాంప్ కార్యాలయంలో అభినందించారు. ఈ సందర్భంగా మంత్రి జగదీశ్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు నిరంతరం కష్టపడి చదువుకుంటేనే వారికి మంచి భవిష్యత్తు ఉంటుందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా సాధికను పలువురు అభినందించారు. ఈ కార్యక్రమంలో సాధిక తండ్రి వెంకట్ రెడ్డి బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు వై.వి. జిల్లా నాయకులు చిన్న శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.

# కిడ్నీలు, ప్రోస్టేట్ ఆరోగ్యం విషయంలో జాగ్రత్త

- ఇటీవల పెరుగుతున్న ప్రోస్టేట్ క్యాన్సర్ కేసులు.
- 50 ఏళ్లు దాటాక ఏడాదికోసారి పరీక్షలు తప్పనిసరి.
- బీపీ అదుపుతో కిడ్నీలు సురక్షితం.
- చింతలకుంటలో ఏఐఎన్‌యూ వైద్యుల సూచనలు.



**ఎల్బీనగర్, విశాల భారతి:** ఇటీవల కాలంలో తరచు ప్రోస్టేట్ సంబంధిత సమస్యలు ఎక్కువగా వస్తున్నాయని, వీటి విషయంలో ముందునుంచి అప్రమత్తంగా ఉంటూ తగిన వైద్య పరీక్షలు చేయించుకోవడమే మార్గమని ఏషియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ నెఫ్రాలజీ అండ్ యూరాలజీ (ఏఐఎన్‌యూ) వైద్యులు సూచించారు. చింతల కుంటలోని వాసవీ శ్రీనిలయం గేటెడ్ కమ్యూనిటీలో ఆదివారం ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు అవగాహన శిబిరం నిర్వహించారు. దీనికి కమ్యూనిటీలో ఉన్న దాదాపు వంద మంది వరకు హాజరవ్వగా అందరికీ ముందుగా పీఎస్ఏ (ప్రోస్టేట్ స్పెసిఫిక్ యాంటిజెన్) పరీక్షలు, సీరం క్రియాటినైన్ పరీక్షలు చేశారు. అనంతరం ఆస్పత్రికి చెందిన కన్సల్టెంట్ యూరాలజిస్టు డాక్టర్ సుభాష్ చంద్రబోస్, కన్సల్టెంట్ నెఫ్రాలజిస్టు డాక్టర్ శ్రీకాంత్ ఈ అంశాలపై మాట్లాడి, కమ్యూనిటీ వాసులకు అవగాహన కలిగించారు.

డాక్టర్ సుభాష్ చంద్రబోస్ మాట్లాడుతూ, "మూత్రం సరిగా రాకపోవడం, పూర్తిగా ఆగిపోవడం, లేదా మూత్రంలో రక్తం కనిపించడం లాంటి సమస్యలుంటే దాన్ని ప్రోస్టేట్ సమస్యగా గుర్తించాలి. తల్లిదండ్రుల్లో ఎవరికైనా ప్రోస్టేట్ క్యాన్సర్ ఉంటే పిల్లలకూ వచ్చే అవకాశం ఉంటుంది. ఇటీవలి కాలంలో 60 ఏళ్లు దాటినవారికి ఈ తరహా సమస్యలు ఎక్కువగా కనిపిస్తున్నాయి. ఈ క్యాన్సర్ రావడానికి కారణం ఇదీ అని స్పష్టంగా చెప్పలేం. అయితే, పీఎస్ఏ పరీక్ష మాత్రం 50 ఏళ్లు దాటినవారంతా ఏడాదికోసారి తప్పనిసరిగా చేయించుకుంటే ప్రాథమిక దశలోనే వ్యాధిని గుర్తించి, తగిన చికిత్సలు చేయవచ్చు. కొందరిలో ప్రోస్టేట్ బాగా పెరిగిపోయి మూత్ర విసర్జనకు అడ్డుపడుతోంది. దీనికి శస్త్రచికిత్స చేయాలి. అపోహల కారణంగా చికిత్సకు వెనుకాడటం తగదు. ముందస్తు చికిత్స తోనే సత్వర ఫలితాలు వస్తాయి" అని సూచించారు.



కన్సల్టెంట్ నెఫ్రాలజిస్టు డాక్టర్ బి.శ్రీకాంత్ మాట్లాడుతూ, "కిడ్నీ జబ్బులు నానాటికీ పెరుగుతున్నాయి. భారతదేశంలో ప్రతి పది మందిలో ఒకరికి క్రానిక్ కిడ్నీ డిసీజ్ (సీకేడీ) ఉంటోందని అంచనా. ప్రతి యేటా 2.30 లక్షల మంది డయాలసిస్ స్థాయికి వెళ్తున్నారు. అధిక రక్తపోటు, మధుమేహం వల్ల ఈ వ్యాధి ఎక్కువగా సంభవిస్తోంది. మధుమేహ బాధితులలో 40శాతం మందికి కిడ్నీ సమస్యలు వస్తున్నాయి. క్రానిక్ కిడ్నీ డిసీజ్ (సీకేడీ) లక్షణాలు చాలామందికి కనిపించవు. అవి తెలిసేసరికే వ్యాధి తీవ్రత పెరుగుతుంది. కిడ్నీ పనితీరు 50 శాతం పడిపోతేనే సీరం క్రియాటినైన్ కూడా పెరిగినట్లు చూపిస్తుంది. అప్పటి వరకు అదీ మామూలుగానే ఉంటుంది. కొందరికి యూరిన్ ప్రోటీన్ టెస్ట్ తెలిస్తే ముందే వ్యాధి విషయాన్ని తెలుసుకోవచ్చు. బీపీ, షుగర్ ఉన్న వారు ప్రతి యేటా సీరం క్రియాటినైన్, యూరిన్ ప్రోటీన్ టెస్ట్ చేయించుకోవాలి. లక్షణాలు లేకపోయినా చేయించుకోవడం మంచిది. దీనివల్ల వ్యాధిని ముందుగానే గుర్తించి, మందులు తీసుకుంటే డయాలసిస్ వరకు పోకుండా కాపాడుకోవచ్చు" అని వివరించారు.




# నిరంతరం ప్రజల కోసమే వారి ఆలోచనలు ఉండేది


ప్రొఫెసర్ హరగోపాల్

**హైదరాబాద్,విశాలభారతి:** హైదరాబాదులోని బాగ్ లింగంపల్లి సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో భారత్ బచావో తెలంగాణ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో ప్రజా గాయకుడు గద్దర్ సియాసిత్ పత్రిక ఎడిటర్ జహీర్ అలీ ఖాన్ సంస్మరణ సభను ఆదివారం నిర్వహించారు. భారత్ బచావో జాతీయ నాయకులు డాక్టర్ ఎం.ఎఫ్ గోపీనాథ్ అధ్యక్షతన నిర్వహించిన సభలో గద్దర్ కు అలీ ఖాన్ కు నివాళులు అర్పించి సభను ప్రారంభించారు.డాక్టర్ గోపీనాథ్ మాట్లాడుతూ గద్దర్ గుండె జబ్బుతో బాధపడుతున్నాడని ఎక్కువగా అలసట తీసుకోవడంతో పాటు ఎక్కువ ఆలోచనలతో ఆయన ఆరోగ్యం పూర్తిగా క్షీణించి పోయిందన్నారు. రక్తనాళాలు పూర్తిగా మూసుకుపోవడంతో గుండె సంబంధిత వైద్యులతో పూర్తిగా చర్చించి బైపాస్ సర్జరీ చేయించినప్పటికీ ఊపిరితిత్తుల సమస్యతో పాటు షుగర్ వ్యాధితో బాధపడుతున్న గద్దర్ మృతి చెందాడని గుర్తు చేశారు. ఈ సందర్భంగా ప్రొఫెసర్ హరగోపాల్ మాట్లాడుతూ గద్దర్ ,జహీర్ అలీ ఖాన్ నిరంతరం ప్రజల కోసమే వారి ఆలోచనలు ఉండేదన్నారు. గద్దర్ ప్రజా ఉద్యమాలతో పాటు లక్షలాదిమంది కళాకారులను ప్రజలను చైతన్యవంతం చేసిన గొప్ప పోరాట వారసత్వం ఆయనది. ప్రజాస్వామిక హక్కులతో పాటు ప్రజాస్వామ్యాన్ని కాపాడడంలో మనమంతా పని చేయాల్సిన అవసరం ఉందని ఇటీవల గద్దర్ ఫోన్ ద్వారా తెలియజేశారని హరగోపాల్ తెలిపారు. మళ్లీ కాలికి గజ్జె కట్టి గొంగడి వేసి ప్రజల్లోకి వెళ్తాని దానికి తోడు కావాలని ప్రజలను చైతన్యవంతం చేయాల్సిన అవసరం ఉందని ఆయన అనారోగ్య సమస్య ఉన్నప్పటికీ అనంతరం ప్రజల కోసమే ఆలోచించేవాడు. జహీర్ అలీ ఖాన్, గద్దర్ ఇద్దరు కూడా ఆత్మీయులుగా ఉండేవాళ్ళు, వారి మరణం ప్రజా ఉద్యమాలకు తీరని లోటు. ఈ కార్యక్రమంలో భారత్ బచావో తెలంగాణ రాష్ట్ర కమిటీ నాయకులు ప్రజలు ప్రజాస్వామిక వాదులు కళాకారులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# మా సహనానికి ఓ హద్దుంటుంటుంది

- చేతనైతే రాజకీయంగా ఎదుర్కోండి
- ఆడపడుచులకు చీరలు పంచుతుంటే బిఆర్ఎస్ నాయకులు దాడులకు ఉసిగొల్పుతున్నారు.
- పాలమూరు చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, బిజెపి నేత పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి.

**షాద్ నగర్,విశాలభారతి:** అన్నా చెల్లెళ్ళ అనుబంధాన్ని, రాఖీ పండుగ విశిష్టతను ప్రజలకు తెలియజేసి గ్రామాల్లో రాఖీ పండుగ ప్రతీకను తెలియజెప్పడానికి పాలమూరు చారిటబుల్ ట్రస్ట్ తరపున విష్ణన్న రాఖీ కానుక పేరిట చీర పసుపు కుంకుమలు పంపిణీ చేస్తున్నామని, దీనిని జీర్ణించుకోలేక అధికార పార్టీకి చెందిన బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు కొందరు గ్రామాల్లో తమపై దాడులకు ప్రయత్నిస్తున్నారని మా సహనానికి ఓ హద్దుంటుంటుందని పాలమూరు చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, బిజెపి నేత పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి. ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆదివారం షాద్ నగర్ పట్టణంలోని ఆయన స్వగృహంలో మీడియా సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాఖీ పండుగ సందర్భంగా నియోజకవర్గంలోని చౌదరిగూడ మండలంలో చీర, పసుపు, కుంకుమ, రాఖీలను ట్రస్ట్ తరపున పంపిణీ చేస్తున్నట్టు వివరించారు. అయితే జిల్లేడు, గాలిగూడెం, తూంపల్లి గ్రామాల్లో కొంతమంది బిఆర్ఎస్ నాయకులు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారని అన్నారు. జిల్లేడులో ఓ ఇంట్లో నిద్రిస్తుంటే ఓ బిఆర్ఎస్ కార్యకర్త వచ్చి తమపై రాత్రి వేళ దాడికి ప్రయత్నించాడని,గాలిగూడెంలో కూడా మరి కొంతమంది అధికార పార్టీ నాయకులు అదే ప్రయత్నం చేశారని అన్నారు. తుంపల్లి గ్రామంలో అధికార పార్టీ నాయకుల ఆధ్వర్యంలోని ఓ మహిళ చీరలు దగ్ధం చేసిందని, దీని వెనుక అధికార పార్టీ నాయకులు ఉన్నారని తమ వద్ద సాక్ష్యాలు ఉన్నాయని అన్నారు. అధికార పార్టీ నాయకులు మహిళలను రెచ్చగొట్టి తమను అప్రతిష్టపాలు చేసే విధంగా కుట్రలు చేస్తున్నారని అన్నారు. మహిళల సౌభాగ్యానికి భారతదేశ సంస్కృతి సాంప్రదాయాలకు చీర, పసుపు, కుంకుమలు, రాఖీలు ప్రతీకలని వాటిని మహిళలు తీసుకోకుండా భయభ్రాంతులకు గురి చేస్తున్నారని, చీరలు తీసుకున్న మహిళల ఇళ్ల వద్దకు వెళ్లి హంగామా సృష్టిస్తున్నారని అన్నారు. ఒంటరి మహిళలను టార్గెట్ చేసుకొని వారికి ఎలాంటి ప్రభుత్వ సంక్షేమ పథకాలు రావని బెదిరిస్తున్నారని అన్నారు. తాను మొదటి నుండి సేవా కార్యక్రమాలు చేస్తుంటే అధికార పార్టీ నాయకులు గ్రామాల్లో అడ్డం తగులుతున్నారని గుర్తు చేశారు. ప్రతిచోట అడ్డంకులు సృష్టిస్తే వాటిని పరిష్కరించుకుంటూ ఆ తర్వాత తమ కార్యక్రమాలను కొనసాగించామని అన్నారు. ఇంకా అనేక కార్యక్రమాలకు అధికార పార్టీ నాయకులు అడ్డు తగులుతూనే ఉన్నారని అన్నారు. చీరల పంపిణీ కార్యక్రమం గ్రామాల్లో వైభవంగా నడుస్తుంటే అధికార పార్టీ నాయకుల కళ్ళు కుడుతున్నాయని అన్నారు. మంచి కార్యక్రమాలు చేస్తుంటే మెచ్చుకోవాల్సింది పోయి ఇలా దాడులకు ప్రయత్నించడం మహిళలను బెదిరించడం సమంజసం కాదని అన్నారు. కొంతమంది చిల్లర వేషాలు వేస్తూ చిల్లర రాజకీయాలు చేస్తున్నారని వీరికి ఎవరు భయపడరని, తాము కూడా ప్రతిఘటిస్తామని నియోజక వర్గం నుండి తరిమికొడతామని హెచ్చరించారు. పాత చీరలు పంచుతున్నామని మహిళలను రెచ్చగొడుతున్న బిఆర్ఎస్ నాయకులకు సవాల్ విసురుతున్నానని బతుకమ్మ చీరలకన్నా మా చీరలు బాగున్నాయంటూ రెండు చీరలను మీడియా ముందు ప్రదర్శించారు. ఈ మీడియా సమావేశంలో బీజేపీ నాయకులు విజయభాస్కర్ చారి, కురుమయ్య, ఋషికేష్, ఆకుల ప్రదీప్, నరసింహ యాదవ్, లస్కర్ నాయక్, మల్చలం మురళి, వంశీకృష్ణ, ఇస్నాతి శ్రీనివాస్, సుధాకర్ అప్ప, సుభాష్ రెడ్డి, రమణ, నరేందర్ రెడ్డి, శ్రీనివాస్, రాజు నాయక్, వేణుగోపాల్, చంద్రశేఖర్, సాయి తదితరులు పాల్గొన్నారు.



# ఖాళీ ఉద్యోగాలకు వెంటనే నోటిఫికేషన్ విడుదల చేయాలె

తెలంగాణ లెక్చరర్ ఫోరం డిమాండ్

**హైదరాబాద్,విశాల భారతి:** విద్యా శాఖలో ఖాళీగా ఉన్న మూడు లక్షల ఉద్యోగాలకు వెంటనే రాష్ట్ర ప్రభుత్వ నోటిఫికేషన్ విడుదల చేయాలని తెలంగాణ లెక్చరర్ ఫోరం చైర్మన్ కత్తి వెంకటస్వామి డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆదివారం బాగ్ లింగంపల్లి సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో ఫోరం జనరల్ బాడీ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో కత్తి వెంకటస్వామి మాట్లాడుతూ ప్రైవేట్ అధ్యాపక ఉపాధ్యాయులందరికీ 12 నెలల జీతాలు ఉద్యోగ భద్రత ఆరోగ్య భద్రత కల్పించాలని కోరారు. కాంట్రాక్ట్ లెక్చరర్స్ ను రెగ్యులరైజేషన్ చేసిన రాష్ట్ర ప్రభుత్వం మిగిలిన వారిని కూడా రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర కార్యవర్గం మార్పులను తీర్మానాలను ఏకగ్రీవంగా ఆమోదించుకున్నారు. ఈ సమావేశంలో ఫోరం అధ్యక్షులు రామకృష్ణయ్య, ప్రధాన కార్యదర్శి కృష్ణయ్య, సదానందం, శివరామ్ రెడ్డి, వేణు, రవి, నిరంజన్, అరుణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



# బోనాల పండుగ ఉత్సవాలలో పాల్గొన్న రమేష్ రెడ్డి

**సూర్యాపేట,విశాలభారతి:** సూర్యాపేట పట్టణంలో జరిగిన బోనాల పండుగ సందర్భంగా ఊర ముత్యాలమ్మ తల్లి , కోట మైసమ్మ మరియు ముత్యాలమ్మ ఆలయాలను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పటేల్ రమేష్ రెడ్డి. అనంతరం మీడియా మిత్రులతో మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో అమ్మవారి దీవెనలతో నేను ఎమ్మెల్యే గా గెలిచిన వెంటనే మొదటి ప్రాజెక్టుగా సొంత నిధులతో కోట మైసమ్మ , ముత్యాలమ్మ మరియు ఊర ముత్యాలమ్మ తల్లి ఆలయాలను నిర్మాణం చేపడతానని అన్నారు.వచ్చే బోనాల పండుగను కొత్త ఆలయంలోనే జరుపుకుంటామని చెప్పారు. సూర్యాపేట నియోజకవర్గ ప్రజలకు బోనాల పండుగ శుభాకాంక్షలు తెలియజేసారు.




కల్చరల్ ఫైన్ ఆర్ట్స్ ఫెడరేషన్ ఇండియా, తెలంగాణ కల్చరల్ ఫైన్ ఆర్ట్స్ అసోసియేషన్ సంయుక్త ఆధ్వర్యంలో బొగ్గుల కుంట సరస్వతిక భవన్లో 6వ నేషనల్ డ్యాన్స్ మ్యూజిక్ ఛాంపియన్షిప్ 2023 నిర్వహించారు. ఈ సందర్భంగా భారతీయ నృత్యం సంగీత సాహిత్యాన్ని ప్రోత్సహిస్తున్న ఎన్ఆర్ఐ రొయ్యూరు శేష సాయిని డాక్టర్ వేణుగోపాల్ చారి, ప్రముఖ కొరియోగ్రాఫర్ గణేష్ మాస్టర్, సినీనటి శశి మహేందర్ ఘనంగా సన్మానించి సత్కరించి మాట్లాడారు.



# మోదీ పాలనకు ఆకర్శితులై బిజెపి పార్టీలో చేరిన గ్రామస్థులు

ఏలేటి మల్లికార్జున్ రెడ్డి

బాల్కొండ,విశాలభారతి:బాల్కొండ నియోజకవర్గం భీమ్‌గల్ మండలం గంగారాయి తాండకు చెందిన సుమారు 200 మంది గ్రామస్థులు దేశంలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పాలనకు ఆకర్శితులై బిజెపి పార్టీలో చేరారని రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ఏలేటి మల్లికార్జున్ రెడ్డి అన్నారు.వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు నిమ్మల శ్రీనివాస్,అసెంబ్లీ కన్వీనర్ మల్కాన్నగారి మోహన్,ఓబీసీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడు లక్ష్మణ్ గౌడ్,మండల అధ్యక్షుడు ములిగే మహిపాల్,పట్టణ అధ్యక్షులు యోగేశ్వర్ నర్సయ్య,కనికరం మధు,నరేందర్ తదితరులు పాల్గొన్నారు.



# కాంగ్రెస్ లో చేరిన కోడిచర్ల సర్పంచ్



**బాల్కొండ,విశాలభారతి:** బాల్కొండ నియోజకవర్గం మెండోర మండలం కోడిచర్ల గ్రామ సర్పంచ్ వనిత రవి కాంగ్రెస్ నాయకులు మాజీ ప్రభుత్వ విప్ ఈరవత్రి అనిల్, ముత్యాల సునీల్ కుమార్ సమక్షంలో కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు.సర్పంచ్ తో పాటు బీజేపీ పార్టీ నాయకులు నడ్పిరెడ్డి,వడ్ల మోహన్, సురేందర్ రెడ్డి,ప్రశాంత్ రెడ్డి కాంగ్రెస్ లో చేరారు. బీఆర్ఎస్ హయాంలో సర్పంచ్ లకు అన్యాయం జరుగుతుందని,చేసిన పనులకు బిల్లులు ఇవ్వలేదని సర్పంచ్ తెలిపారు. నియోజకవర్గంలో బీఆర్ఎస్ నాయకులకు అహంకారం పెరిగి పోయిందని అన్నారు. కాంగ్రెస్ పాలనలోనే ప్రజలకు న్యాయం జరుగుతుందని అందుకోసమే కాంగ్రెస్ పార్టీలో చేరానని సర్పంచ్ తెలిపారు. అనంతరం మోర్తాడ్ మండలం పాలెం గ్రామంలో కాంగ్రెస్ పార్టీ జెండాను ఆవిష్కరించి నూతన పార్టీ కార్యాలయాన్ని కాంగ్రెస్ నాయకుడు ముత్యాల సునీల్ కుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా పాలెం గ్రామానికి చెందిన పలువురు కాంగ్రెస్ పార్టీలో చేరారు.ఈ సందర్భంగా సునీల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ ప్రొసిండింగ్ ప్రలోభాలకు లొంగకుండా వివిధ పార్టీల నాయకత్వానికి వ్యతిరేకంగా వివిధ కులాల,వర్గాల వ్యక్తులు వచ్చి తన నాయకత్వానికి మద్దతు తెలిపిన పాలెం గ్రామ ప్రజానీకానికి ధన్యవాదాలు తెలిపారు. రానున్న రోజుల్లో కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో అధికారంలోకి రాబోతుందని అన్నారు.సబ్బండ వర్గాల ప్రజల అభ్యున్నతిని,తెలంగాణ ప్రజల ఆకాంక్షలను నెరవేరుస్తుందని అన్నారు.రైతు రాజ్యం త్వరలోనే రాబోతుందని సునీల్ తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.



# అభివృద్ధి పనులను ప్రారంభించిన ఎమ్మెల్యే పైళ్ళ

నూతన గ్రామ పంచాయతీ భవనం,
పశువైద్యశాల భవనం ప్రారంభం



**పోచంపల్లి,విశాలభారతి:** పోచంపల్లి మండలంలో భువనగిరి శాసనసభ్యులు పైళ్ల శేఖర్ రెడ్డి పలు అభివృద్ధి పనులను ప్రారంభించారు.

అంతమ్మ గూడెం గ్రామంలో 20 లక్షల రూపాయలతో నిర్మించిన నూతన పంచాయతీ భవనాన్ని ప్రారంభించారు. అనంతరం వీధి దీపాలు, పశువుల నీటి తొట్టి, బీరప్ప గుడి చుట్టు నిర్మించిన ప్రహరీ గోడ ను ప్రారంభించారు. సీసీ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సీఎం కేసీఆర్ పాలనలో ప్రతి గ్రామం కూడా అభివృద్ధి అవుతుందని ఈ గడిచిన నాలుగేళ్ళ లో అంతమ్మ గూడెం గ్రామానికి 1కోటి 4 లక్షల రూపాయలు నిధులు వెచ్చించి నుతంగా ఏర్పడ్డ ఈ పంచాయితీ లో పలు అభివృద్ధి పనులు చేశామని తెలిపారు. అనంతరం జిబ్లక్‌పల్లి గ్రామంలో 16 లక్షల రూపాయల వ్యయంతో నూతనంగా నిర్మించిన పశువైద్య ఉపకేంద్ర భవనాన్ని ప్రారంభించి గ్రామంలో పశువైద్య సేవలను అందుబాటులోకి తెచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ, జెడ్పీటీసీ, సర్పంచులు, వివిధ హోదాలలో ఉన్న నాయకులు అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# గ్రామ కమిటీలు ఎన్నిక

**మేనిఫెస్టోను ప్రజల వద్దకు తీసుకు వెళ్ళాలి**

**ఆర్మూర్,విశాలభారతి:**నందిపేట్ మండలం లోని తల్వేద ఉమ్మేడ మాయాపూర్ బాద్గుణ లలో ఆదివారం నాడు అయ గ్రామాల కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీలను ఎన్నుకున్నారు, ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మంద మహిపాల్ మాట్లాడుతూ గ్రామ స్థాయిలో పార్టీని పటిష్టం చేయడం ద్వారా రాష్ట్ర దేశ స్థాయిలో పార్టీ పటిష్టమవుతుంది కావున గ్రామాలలో సమావేశాలు ఏర్పాటు వలన రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో పార్టీకి సైనికులగా మన వంతుగా కష్టపడాలని కోరారు,ప్రతి ఓటర్ వద్దకు వెళ్లి కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టో అయినటువంటి 500రూ" గ్యాస్ సిలిండర్ ఇంటి నిర్మాణం కోసం 5,00,000రూ"ఐదు లక్షలు వృద్ధులకు 4.016రూ రైతు రుణమాఫీ రెండు లక్షలు ప్రచారం చేయాలని సూచించారు తల్వేద కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులుగా కస్ప గంగయ్య, ఉమ్మేడ కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులుగా కనకపురం నరేష్, మాయాపురం కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడిగా దూడ రమేష్, బాద్గుణ కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడిగా ముత్యం రెడ్డి, ఎన్నికయ్యారు జిల్లా సీనియర్ నాయకులు పెంట ఇంద్రుడు, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఫిరాజి నాగరాజ్, సీనియర్ నాయకులు మోర్తాడ్ ముత్యం, రాజేశ్వర్, వినీత్, గంగారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.







# విషం చిమ్ముతున్న కాలుష్య పరిశ్రమ

**ఇష్టారాజ్యంగా కెమికల్ వ్యర్థాలు భూమిలోకి వదులుతున్న పరిశ్రమ.**

**ఇబ్బందులు ఎదుర్కొంటున్న ప్రజలు.**

**షాద్ నగర్,విశాలభారతి:**

పరిశ్రమ నుంచి వెదజల్లే కాలుష్యం జనజీవనంపై విషం చిమ్ముతోంది. నిబంధనలకు విరుద్ధంగా పరిశ్రమ కాలుష్య జలాలను ఇష్టారాజ్యంగా భూమిలోకి వదులుతుండటంతో గ్రామస్థులు, రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. నిత్యం పరిశ్రమ నుంచి వెలువడే వ్యర్థాలతో సమీప గ్రామాల ప్రజలు రోగాలబారిన పడుతున్నారు. జనమే కాదు ఈ కాలుష్య జలాల దెబ్బకు భూములు కూడా ఎందుకూ పనికిరాకుండా పోతున్నాయి. వివరాలలోకి వెళితేషాద్ నగర్ నియోజకవర్గం కొత్తూరు మండలపరిధిలోని తీగపూర్ గ్రామశివారులో విస్తరాకుల మెటీరియల్ తయారీకి సంబంధించిన పరిశ్రమ వుంది.దాని తయారీ ద్వారా వెలువడుతున్న కాలుష్య వ్యర్థ జలాలను దాదాపు వెయ్యి ఫీట్ల లోతు తీసి అందులోకి పంపిస్తున్నారు. వర్షాకాలంలో ఆ గుంతలు నిండుతుండటంతో ఆ నీటిని మోటార్ ల ద్వారా బయటికి పంపిస్తున్నారు. కలుషిత నీటి కారణంగా పరిశ్రమ పక్క పొలాల రైతులు పంటలు పండక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

ఇప్పటికే ఒకసారి సాగుచేసిన వరి పూర్తిగా కలుషిత నీటివల్ల చనిపోయింది. తిరిగి మళ్ళీ దుక్కి దున్ని వరి నాటుతుంటే అందులో పనిచేసే కూలీల చేతులకు బొగ్గలు వస్తున్నాయని, చేతులు పసుపు వర్ణంగా మారుతున్నాయని రైతులు వాపోతున్నారు.

**ఆరోగ్యసమస్యలు ఎదురవుతున్నాయి.**

పరిశ్రమ నిర్వాహకులు కాలుష్య జలాలను ఇష్టారాజ్యంగా వదులుతుండటంతో సమీప గ్రామ ప్రజలు ఆరోగ్యసమస్యలతో ఇబ్బందులు పడుతున్నారు. వయస్సు పైబడిన వారు ఫెరాలసిస్ కు, మహిళలు గర్భశ్రావానికి గురివుతుండగా, మూగజీవాలు మృత్యువాత పడుతున్నవని గ్రామస్థులు ఆరోపిస్తున్నారు.అంతేకాకుండా పరిశ్రమలో బాలకార్మికులతో పనిచేపిస్తూ నిబంధనలకు వ్యతిరేకంగా వ్యవహరిస్తున్నారు. ఇంకా విచిత్రమేమంటే పరిశ్రమ బయట కనీసం బోర్డు కూడా లేకపోవడం గమనార్హం.వ్యర్థాలను వదులుతున్న కెమికల్ పరిశ్రమపై చర్యలు తీసుకోవాల్సిన అధికారులు చూసిచూడనట్లు వ్యవహరిస్తున్నారని గ్రామస్థులు,రైతులు,ప్రజాప్రతినిధులు ఆరోపిస్తున్నారు.



# పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలి

**మున్సిపల్ చైర్మన్ వెంకటరెడ్డి**

**చిట్యాల,విశాలభారతి:**మనచుట్టూ ఉన్న పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని మున్సిపాలిటీ చైర్మన్ కోమటిరెడ్డి చిన వెంకటరెడ్డి తెలిపారు. చిట్యాల మున్సిపాలిటీ లోని 2 వార్డు సుందరయ్య నగర్ లో గత కొన్ని రోజుల నుండి కురిసిన భారీ వర్షాలకు రోడ్డు గుంతలు పడతంతో మున్సిపాలిటీ చైర్మన్ వెంకటరెడ్డి ఎల్లమ్మ గుడి నుండి సుందరయ్య నగర్ కాలనీ వరకు మట్టి పోయించి చదును చేయించారు. ఈ సందర్భంగా కాలనీవాసులతో మాట్లాడుతూ కురుస్తున్న వర్షాలకు పాములు, తేళ్లు , క్రిమి కీటకాలకు, కరెంటు వైర్లకు , జాగ్రత్తగా ఉండాలని మన ఇండ్ల ముందున్న, చెత్తను పిచ్చి మొక్కలను తొలగించి శుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్ కోనేటి కృష్ణ , సిలివేరు శేఖర్, జిట్టా చంద్రకాంత్, గండమల్ల శంకర్, కాలనీ వాసులు పాల్గొన్నారు.



# నిజామాబాద్‌లో బీసీ మంత్ర

- **నిజామాబాద్ అర్బన్‌లో అన్ని పార్టీల్లో ఇదే ఆలోచన.**
- **అధికార పార్టీ, బీజేపీల్లో కూడా ఇదే అంశంపై సీరియస్.**
- **డిస్కషన్.... అంతర్గతంగా అన్ని పార్టీలకు ఇదే టెన్షన్**
- **ఏ నిమిషాన ఏమి జరుగునో..? ఇప్పడే డిసైడ్ చేయలేమంటున్న అధిష్టానం.**

**నిజామాబాద్, విశాలభారతి:** ఇదెప్పుడూ ఉండేది ప్రతీసారి ఎన్నికల సమయం రాగానే బీసీలకు ఎన్ని టికెట్లు.. మా సీట్లెన్ని అని ప్రశ్నలు అనే మామూలుగా సంధిస్తూనే ఉంటారు. నిజామాబాద్ అర్బన్ నియోజకవర్గంలోనైతే ఇదీ మరీ ఎక్కువ. ఎందుకంటే ఇక్కడ బీసీల శాతం ఎక్కువ. అందులోనూ మున్నూరుకాపుల బలం చాలా ఎక్కువగా ఉంది. ఈ సామాజిక వర్గంలో ఇప్పుడు ఎలాంటి ప్రచా రం జరుగుతుందంటే.. ఈసారి ఏ పార్టీ మున్నూరుకాపుకు టికెట్ ఇచ్చినా.. వారిని పార్టీలకతీతంగా గెలిపించుకుందామనే వరకు వరకు. గత ఎన్నికల్లోనూ బీసీ నినాదం వచ్చింది. కానీ అంతకు మించి ఇప్పుడు ఈ నినాదం మరింత బలపడింది. ఇప్పటికే కాంగ్రెస్ పార్టీ అర్బన్ బీసీకే ఇస్తామని ప్రకటించేసింది. మరో నియోజకవర్గం కూడా బీసీకే ఇస్తామని కూడా చెప్పుకుంటుంది. ఇప్పుడు అధికార, బీజేపీల్లోనూ కూడా అంతర్గతంగా ఈ బీసీ పోరు నడుస్తోంది. బీఆరెస్ నుంచి సిట్టింగ్‌కే టికెట్ ఇస్తామని ప్రకటించినా... అంతర్గతంగా బీసీలకు ఇవ్వాలనే పోరు నడుస్తున్నట్టు తెలుస్తోంది. కానీ సిట్టింగులకు మార్చితే పరిస్థితి ఎలా ఉంటుంది..? అనే అంశంపైనా అధిష్టానం సమాలోచనలు చేస్తున్నది. నిజామాబాద్ అర్బన్ బీజేపీ నుంచి ధన్‌పాల్ సూర్యనారా యణకు దాదాపు టికెట్ కన్ఫాం అనే రీతిలో కన్ఫాం ప్రచారం చేసకుంటున్నాడాయన.



# ప్రతి ఒక్క వ్యక్తికి ఆధ్యాత్మిక చింతన అవసరం

**ప్రొద్దుటూరు విజయ్ కుమార్ రెడ్డి.**

**ఆర్మూర్,విశాలభారతి:** ప్రతి ఒక్కరికి ఆధ్యాత్మిక చింతన అవసరమని సీనియర్ బిజెపి నాయకులు ప్రొద్దుటూరు వినయ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు. ఆదివారం ఆర్మూర్ నియోజక వర్గంలోని డొంకేశ్వర్ మండలంలోని జి.జి నడుకుడ గ్రామంలో గల శ్రీ శ్రీ పాండురంగ శివరామ ఆశ్రమానికి పొద్దుటూరు వినయ్ కుమార్ రెడ్డి 45000 వేల రూపాయల విలువచేసే టైల్స్ ను వితరణ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రతి మనిషి రోజు వారి పనులలో ఎంతో బిజీగా గడుపుతున్నాడని, భగవంతుని సన్నిధిలో ఒక గంట సేపు గడపడం మనసుకి ఎంతో ప్రశాంతత ను ఇస్తుందని పేర్కొన్నారు.

ఆలయ అభివృద్ధికి తనవంతు సహకారం అందించడం గర్వకారణం అని అన్నారు టైల్స్ విరాళంతో ఆశ్రమానికి తన వంతు సహాయం అందించినట్లు పేర్కొన్నారు. ఆశ్రమ కమిటీ పెద్దలు వినయ్ కుమార్ రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.



# నందిపేట్ లో నిర్మించిన మున్నూరు కాపు సంఘం సందర్శన

**ఆర్మూర్,విశాలభారతి:** ఆర్మూర్ నియోజక వర్గంలో ఆర్మూర్ ఎమ్మెల్యే పియూసి ఛైర్మెన్ భారస నిజామాబాద్ పార్టీ అధ్యక్షులు ఆశన్న గారి జీవన్ రెడ్డి సహకారంతో నూతనంగా నిర్మించిన మున్నూరు కాపు సంఘం దాదాపు మూడు కోట్ల రూపాయల తో నిర్మించారు,కళ్యాణ మండపాన్ని మామిడిపల్లి మున్నూరు కాపులు సందర్శించారు. నందిపేట్ సంఘం నాయకులు ఉన్నారు.






# కోరుట్ల జరగనున్న రాజకీయ యుద్ధభేరి బయలుదేరిన పద్మశాలీలు

**ధర్పల్లి,విశాలభారతి:**రాజకీయ పార్టీల అతీతంగా కోరుట్ల జరుగుతున్న పద్మశాలి రాజకీయ యుద్ధభేరికి ఆదివారం పద్మశాలి అందరూ ఏకమై ఇంటికొకరు చొప్పున గ్రామ స్థాయి నుండి మండలం అలాగే జిల్లాల స్థాయి నుండి పద్మశాలి యుద్ధ బేరి సభాకు పద్మ శాలిలు భారీగా తరలి వెళ్లారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి మండల అధ్యక్షులు చిలుక రాజేశ్వర్, సంఘం అధ్యక్షులు మరిపెద్ది రాజు, సర్పంచుల పోరం అధ్యక్షుడు కొండ చంద్రశేఖర్, మదసూ మధు, శ్రీధర్, కొండ శ్రీనివాస్, గంగా మోహన్, లింబద్రి, పాము నారాయణ, బిల్ల నవీన్ నరేష్, సబ్బని గంగాధర్,గుండుక సత్యనారాయణ,దాసరి గంగాధర్, రాము, మహెందర్, రాజశేఖర్,బాల వినోద్, తదతరులు పాల్గొన్నారు.



# ప్రతి ఉపాధ్యాయుడికి సమన్యాయం చేయాలి

- **స్పౌజ్ టీచర్లకు ప్రత్యేకమైన పాయింట్లను రద్దు చేయాలి.**
- **తెలంగాణ నాన్ స్పౌజ్ టీచర్స్ అసోసియేషన్ డిమాండ్.**
- **ఇందిరా పార్క్ లో ధర్నా..**

హైదరాబాద్,విశాల భారతి: స్పౌజ్ టీచర్ల బదిలీల కౌన్సిలింగ్లో ప్రత్యేకమైన పది పాయింట్లను రద్దు చేసి కౌన్సిలింగ్ నిర్వహించాలని తెలంగాణ నాన్ స్పౌజ్ టీచర్స్ అసోసియేషన్ అధ్యక్షులు పోకల శేఖర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఉపాధ్యాయుల బదిలీలు ప్రమోషన్స్ నిర్వహించాలని కోరారు. ఈ మేరకు ఆదివారం ఇందిరా పార్క్ ధర్నా చౌక్ లో అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రతి ఉద్యోగికి సమన్యాయం చేయాలంటూ ధర్నా నిర్వహించింది. ఈ సందర్భంగా అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు పోకల శేఖర్, సక్కుబాయి మాట్లాడుతూ 30 వేల మంది స్పౌజ్ ఉపాధ్యాయులకు ప్రత్యేకమైన పాయింట్లు కేటాయించడం వల్ల నాన్ స్పౌజ్ ఉపాధ్యాయులు ప్రాంతాలను ఎన్నుకోవడంలో తీవ్రంగా నష్టపోతున్నారని తెలిపారు. గతంలో ఉన్న పరిస్థితులకు నేటి పరిస్థితులకు చాలా తేడా ఉందని వ్యక్తిగత వాహనాలు అందుబాటులోకి రావడం వల్ల ప్రత్యేకమైన పాయింట్లు ఎవరికి ఇవ్వవలసిన అవసరం లేదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఉపాధ్యాయుల బదిలీల కౌన్సిలింగ్ లో స్పౌజ్, నాన్ స్పౌజ్ లకు ఒకే విధమైన పాయింట్ల కేటాయించి టీచర్ల బదిలీల కౌన్సిలింగ్ తొందరగా చేపట్టాలని డిమాండ్ చేసింది. ఈ నిరసన కార్యక్రమంలో కృష్ణరాణి, శ్రీకాంత్, రామచంద్ర రెడ్డి, మధుసూదన్, మహేష్, రూపా రాణి, పద్మా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# పి.డి.ఎస్.యూ రాష్ట్రస్థాయి వర్క్ షాప్ ను విజయవంతం చేయండి

**నిజామాబాద్,విశాలభారతి:**హైదరాబాద్ లో జరిగే పి.డి.ఎస్.యూ రాష్ట్ర స్థాయి వర్క్ షాప్ ను విజయవంతం చేయాలని పి.డి.ఎస్.యూ నిజామాబాద్ జిల్లా అధ్యక్ష,కార్యదర్శులు ఆర్. గౌతమ్ కుమార్,జన్నారపు రాజేశ్వర్ లు విద్యార్థి లోకాన్ని కోరారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ప్రగతిశీల ప్రజాసౌమ్య విద్యార్థి సంఘం(పి.డి.ఎస్.యూ) గత 50 ఏళ్లుగా విద్యా రంగ సమస్యల పరిష్కారం కోసం, అందరికీ ఉచిత విద్య కావాలని, శాస్త్రీయ విద్యాసాధన కోసం పోరాడు తుందని,అంతేకాక సమాజంలో సామాజిక, ఆర్థిక, సాంస్కృతిక అంతరాలు తొలగి సమ సమాజం రావాలని. మనిషిని వేరొక మనిషి దోచుకునే దోపిడి రాజ్యం నుంచి విముక్తి కావాలని పోరాడుతుందని అన్నారు. నేడు కెరీయారిజం, వ్యక్తిగత చింతన, ప్రపంచీకరణ విధానాలు, అశ్లీల సాహిత్యం సినిమాలు విద్యార్థుల మెదళ్లను ఆలోచించకుండా మెదు బరుస్తున్నాయి అని ఆవేదన వ్యక్తం చేశారు. అన్నింటిని అధిగమించి విద్యార్థులను రాజకీయంగా నిర్మాణపరంగా సామాజికంగా సాంస్కృతికంగా తీర్చిదిద్దడానికి వారిలో నాయకత్వ ప్రతిభను మరింత పెంపొందించడానికి విద్యార్థి ఉద్యమాన్ని మరింత పదునెక్కించడానికి ఆగస్టు 17, 18 తేదీల్లో హైదరాబాద్ విద్యానగర్ మర్క్స భవన్ లో రాష్ట్రస్థాయి వర్క్ షాప్ ను నిర్వహిస్తున్నామని దీనికి రాష్ట్రవ్యాప్తంగా యూనివర్సిటీ కాలేజీ ల నుండి విద్యార్థులు పెద్ద ఎత్తున హాజరుకావాలని కోరారు. అనంతరం నిజామాబాద్ జిల్లా కేంద్రంలో వర్క్ షాప్ కరపత్రాలను విడుదల చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు కార్తిక్ ,సహాయ కార్యదర్శి ప్రిన్స్, జిల్లా నాయకులు వంశీ,ఆకాష్ యూనివర్సిటీ నాయకులు శివ సాయి,ఆకాష్, మోహిన్ తదితరులు పాల్గొన్నారు.



# మండల కాంగ్రెస్ అధ్యక్షుడు అన్నెబోయిన సుధాకర్ జన్మదిన వేడుకలు

**శాలిగౌరారం,విశాలభారతి:** శాలిగౌరారం మండలం కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు అన్నెబోయిన సుధాకర్ జన్మదిన వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా టీపీసీసీ ప్రచార కమిటీ ఎగ్జిక్యూటివ్ సభ్యులు వడ్డేపల్లి రవి మాట్లాడుతూ అన్నెబొయిన సుధాకర్ నిరంతరం ప్రజా సమస్యలపై పోరాటం చేయడంతో పాటు కాంగ్రెస్ పార్టీని మండలంలో కపడుతున్నారని, సుధాకర్ ప్రజలకు మరింత సేవ చేసి ఉన్నత పదవులు చేపట్టాలన్నారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ అల్లి సైదులు, ఎంపీటీసీ నోముల జనార్ధన్ ,మండల కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి బెల్లి వీరభద్రం,యూత్ కాంగ్రెస్ మండల మాజీ అధ్యక్షుడు పాకాల సతీష్ ,నోముల రవి,లోడింగి మహేష్, కట్లకుంట్ల రమేష్,గూని వెంకటయ్య, రంగు రాములు,రంగు బిక్షం, రంగు వీరయ్య, తదితరులు పాల్గొన్నారు.



# 'సైంధవ్' క్లైమాక్స్ షెడ్యూల్ పూర్తి

నిర్మాత వెంకట్ బోయనపల్లి తన తొలి చిత్రం 'శ్యామ్ సింగరాయ్' ని లావిష్ గా నిర్మించి సినిమాపై తనకున్న ప్యాషన్ చూపించారు. ప్రస్తుతం విక్టరీ వెంకటేష్ హీరోగా, 'హిట్'వర్స్ ఫేమ్ శైలేష్ కొలను దర్శకత్వంలో నిహారిక ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్‌పై 'సైంధవ్ 'చిత్రాన్ని ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్నారు వెంకట్ బోయనపల్లి. 'సైంధవ్' వెంకటేష్ 75వ మైల్ స్టోన్ మూవీ. మేకర్స్ చాలా జాగ్రత్తలు తీసుకొని రాజీపడకుండా నిర్మిస్తున్నారు. మేకర్స్ 16 రోజులలో కీలకమైన షెడ్యూల్‌ను పూర్తి చేశారు, ఎనిమిది మంది ముఖ్య నటీనటులు షూట్‌లో పాల్గొన్న హై-ఆక్టేన్ ఎమోషనల్ క్లైమాక్స్‌ను హర్ష్ కండీషన్స్ లో చిత్రీకరించారు. యాక్షన్ ఎపిసోడ్‌ను రామ్-లక్ష్మణ్ మాస్టర్స్ సూపర్ వైజ్ చేశారు. వెంకటేష్‌కి ఇప్పటి వరకు ఇదే మోస్ట్ ఎక్స్ పెన్సివ్ క్లైమాక్స్ పోర్షన్. సినిమా రూపుదిద్దుకుంటున్న తీరు పట్ల చిత్ర బృందం ఆనందంగా ఉంది. నవాజుద్దీన్ సిద్దిక్, శ్రద్ధా శ్రీనాథ్, రుహాని శర్మ, ఆండ్రియా జెర్మియా, సారాతో సహా దాదాపు అన్ని ప్రధాన పాత్రలను మేకర్స్ పరిచయం చేశారు.

# జవాన్ నుంచి సరికొత్త పోస్టర్ విడుదల



బాలీవుడ్ కింగ్ ఖాన్ షారూఖ్ లేటెస్ట్ బిగ్ బడ్జెట్ మూవీ 'జవాన్'. భారీ అంచనాల నడుము ఈ చిత్రం సెప్టెంబర్ 7న వరల్డ్ వైడ్ గ్రాండ్ రిలీజ్‌కి ద్ధమవుతుంది. ఈ నేపథ్యంలో ఈ సినిమాలో తనతో పాటు ప్రధాన పాత్రల్లో నటించిన విజయ్ సేతుపతి, నయనతార ఫొటోలను షారూఖ్ రిలీజ్ చేశారు. 'జవాన్' రిలీజ్ కావటానికి నెల రోజుల సమయం కూడా లేదు. సినిమా గురించి అభిమానులు, ప్రేక్షకులు, ట్రేడ్ విశ్లేషకులు ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. సినిమా రిలీజ్ డేట్ దగ్గర పడే కొద్దీ అంచనాలు మరింతగా పెరుగుతున్నాయి. సిల్వర్ స్క్రీన్‌పై కింగ్ ఖాన్ ఎలాంటి మ్యాజిక్ చేస్తారోనని అందరూ ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. 'జవాన్ ప్రివ్యూ' సోషల్ మీడియాలో సెన్సేషన్ క్రియేట్ చేయగా రీసెంట్‌గా రిలీజైన 'దుమ్మే దులిపేలా..' సాంగ్ మ్యూజికల్ చార్ట్ బస్టర్‌గా నిలిచింది. తాజాగా విడుదలైన పోస్టర్‌లో షారూఖ్, నయనతార, విజయ్ సేతుపతి లుక్స్ ఇన్‌టెన్స్‌గా ఆకట్టుకుంటున్నాయి. సినిమాలో వీరి పాత్రలు ఎలా ఉండబోతున్నాయో అనే ఆసక్తి మరింత పెరిగింది. షారూఖ్ టైటిల్ పాత్రలో నటిస్తోన్న 'జవాన్' చిత్రాన్ని రెడ్ చిల్లీస్ ఎంటర్‌టైన్మెంట్ బ్యానర్‌పై అట్లీ దర్శకత్వంలో గౌరీ ఖాన్ నిర్మిస్తున్నారు. గౌరవ్ వర్మ ఈ సినిమాకు సహ నిర్మాత. సెప్టెంబర్ 7న ఈ చిత్రం ప్రపంచ వ్యాప్తంగా హిందీ, తెలుగు, తమిళ భాషల్లో రిలీజ్ అవుతుంది.

# రెబల్‌స్టార్ ప్రభాస్ 'యోగి' రీ రిలీజ్




యంగ్ రెబల్‌స్టార్ ప్రభాస్`నయనతార జంటగా స్టార్ డైరెక్టర్ వినాయక్ దర్శకత్వం వహించిన చిత్రం 'యోగి' 2007వ సంవత్సరంలో విడుదలైన ఈ చిత్రం ప్రభాస్‌కు మంచి పేరు తెచ్చిపెట్టింది. పి. రవీంద్రనాథ్‌రెడ్డి సమర్పణలో ఈశ్వరి ఫిలింస్ ప్రైవేట్ లిమిటెడ్ పతాకంపై సుదర్శన్‌రెడ్డి, చంద్ర ప్రతాప్‌రెడ్డిలు నిర్మించారు. రమణగోగుల సంగీత సారధ్యంలో రూపొందిన పాటలు యువతను ఉర్రూతలూగించాయి. తాజాగా ఈ చిత్రాన్ని చందు ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌పై లింగం యాదవ్ రీ రిలీజ్ చేస్తున్నారు. ఇందుకోసం ఈ చిత్రాన్ని 4కె ఫార్మట్‌లోకి మార్చారు. దిల్‌రాజు, శిరీష్‌ల సహకారంతో ఈనెల 18న ప్రేక్షకుల ముందుకు మరోసారి రాబోతున్న సందర్భంగా ఈ చిత్రం రీ రిలీజ్ ట్రైలర్, పోస్టర్‌లాంచ్ ఈవెంట్‌ను శనివారం హైదరాబాద్‌లోని ప్రసాద్ ల్యాబ్‌లో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సంగీత దర్శకుడు రమణ గోగుల విచ్చేశారు. ఆయన చేతుల మీదుగా ట్రైలర్, పోస్టర్‌ను లాంచ్ చేశారు. ఈ సందర్భంగా సంగీత దర్శకుడు రమణ గోగుల మాట్లాడుతూ... అందరూ అన్నట్టుగా నేను మళ్లీ బ్యాక్ అవుతాను. టెక్నాలజీని వాడుకుని ఈ సినిమాను మంచి క్వాలిటీతో తీసుకొస్తున్నారు. సౌండ్ చాలా బాగా వచ్చింది. ఇంత కష్టపడిన టీం అందరికీ అభినందనలు. తప్పకుండా ఈ రీ రిలీజ్ మంచి లాభాలు తీసుకొస్తుందని నమ్ముతున్నా అన్నారు. లింగం యాదవ్ మాట్లాడుతూ... మా ఈ రీ రిలీజ్ ఈవెంట్‌కు విచ్చేసిన రమణ గోగుల గారికి మా హృదయపూర్వక కృతజ్ఞతలు. ప్రభాస్ గారి అభిమానులకు ఓ అద్భుతమైన ట్రీట్‌గా ఈ చిత్రాన్ని మంచి క్వాలిటీతో విడుదల చేయాలని నేను సంకల్పించుకున్నాను. రీరిలీజ్‌లో కూడా ఇది సూపర్‌హిట్ అవుతుందనే నమ్మకం ఉంది. ఈ సినిమా విషయంలో నా గురువులు దిల్‌రాజుగారు, శిరీష్ గారు అండగా నిలిచి, ఆంధ్ర, తెలంగాణ రాష్ట్రాల్లో డిస్ట్రిబ్యూట్ చేస్తున్నారు. ఈనెల 18న సుదర్శన్ థియేటర్‌లో అందరం కలిసి సినిమా చూస్తాం. ఇప్పటికే ఆన్‌లైన్‌లో బకింగ్‌లు సూపర్‌గా అవుతున్నాయి అన్నారు.




# 20 ఏళ్లకు హిట్ పెయిర్ మళ్లీ రిపీట్

సౌతిండియాలో తలైవా (నాయకుడు)గా పిలుపును అందుకున్నారు రజనీకాంత్. ఆయన తర్వాత లేడీ సూపర్ స్టార్ నయనతారకు అంతటి గౌరవం దక్కింది. `తలైవి` అంటూ తమిళనాడు వ్యాప్తంగా ప్రజలు నయనతారను పిలుచుకుంటున్నారు. నయన్ అసాధారణమైన నటన కెరీర్ గ్రాఫ్ ఎదుగుదలకు దక్కిన గౌరవమిది. ఇక నయనతార తర్వాత నంబర్ 2 ఎవరు? అంటే ..జ్యోతిక పేరు వినిపిస్తుంది. జ్యోతిక కోలీవుడ్ అగ్ర నాయికగా ఏల్తున్న రోజుల్లోనే నటుడు సూర్యతో ప్రేమలో పడి అతడిని పెళ్లాడేసిన సంగతి తెలిసిందే. పెళ్లి తర్వాత కుటుంబ వ్యవహారాలు చక్కబుడుతూనే.. నటనలో రాణిస్తూ.. నిర్మాతగాను జ్యోతిక తనదైన ముద్ర వేస్తున్నారు. ఇప్పటికీ జ్యోతిక కోసం కథలు రాసే దర్శకరచయితలు ఉన్నారు. జ్యోతిక దక్షిణ భారత చలనచిత్ర పరిశ్రమలో తనదైన ముద్ర వేసిన మేటి నటి. ఇటీవల నాయికా ప్రధాన చిత్రాలలో నటించిన జ్యోతిక ఇప్పుడు ఓ కమర్షియల్ ఎంటర్ టైనర్ లో నటించనుందని తెలిసింది. ప్రస్తుతం ఇలయదళపతి విజయ్‌తో కలిసి నటించబోతున్నట్లు తెలుస్తోంది. వెంకట్ ప్రభు ఈ చిత్రానికి దర్శకుడు. విజయ్-జ్యోతిక హిట్ పెయిర్ గా కోలీవుడ్ లో పాపులర్. గతంలో ఈ జంట ఖుషి- తిరుమలై లాంటి బ్లాక్ బస్టర్ చిత్రాల్లో నటించారు. తాజాగా వెంకట్ ప్రభు తెరకెక్కించనున్న చిత్రంలో విజయ్ సరసన ప్రధాన నాయికగా కనిపిస్తుందా లేక ఇంకేదైనా కీలక పాత్రలో కనిపిస్తుందా? అన్నదానికి సరైన క్లారిటీ రాలేదు. దాదాపు రెండు దశాబ్దాల తర్వాత ఈ హిట్ పెయిర్ తెరపై మళ్లీ కలవడం అభిమానులను ఎగ్జయిట్ చేసే విషయమే. అలాగే జ్యోతిక తదుపరి హిందీ చిత్రసీమలోను భారీ సినిమాలో నటించనుంది. అజయ్ దేవగన్ -ఆర్ మాధవన్ ప్రధాన పాత్రలు పోషించనున్న ఈ చిత్రంలో జ్యోతిక కీలక పాత్రను పోషించనుందని సమాచారం.

# కుటుంబ సమేతంగా చూడదగ్గ చిత్రమిది

## దర్శకుడు అభిషేక్ మహర్షి



సంతోష్ శోభన్ హీరో రాశీ సింగ్, రుచిత సాదినేని హీరోయిన్లుగా నటించిన తాజా చిత్రం 'ప్రేమ్ కుమార్'. సారంగ ఎంటర్‌టైన్‌మెంట్స్ ప్రైవేట్ లిమిటెడ్ పతాకంపై శివ ప్రసాద్ పన్నీరు ఈ సినిమాను నిర్మిస్తున్నారు. రైటర్ అభిషేక్ మహర్షి దర్శకుడిగా పరిచయం అవుతున్నారు. లవ్ అండ్ ఎంటర్‌టైనింగ్ ఎలిమెంట్‌స్‌తో తెరకెక్కిన ఈ సినిమా ఆగస్ట్ 18న రిలీజ్ అవుతోంది. ఈ సందర్భంగా దర్శకుడు అభిషేక్ మహర్షి మీడియాతో ముచ్చటించారు. ఆయన చెప్పిన సంగతులివే. సినిమాలకు ఘోస్ట్ రైటర్‌గా పని చేశాను. ఓటీటీలో షోలకి కూడా రాశాను. పేపర్ బాయ్ అయిపోయిన టైంలోనే సంతోష్ శోభన్‌ను కలిశాను.. ఓ షార్ట్ ఫిల్మ్ చేద్దామని అనుకున్నాం. అలా చివరకు సినిమాను చేశాం. నా దగ్గర ఉన్న ముప్పై కథల్లోంచి ఓ కథను ఎంచుకున్నాం. చివరకు ప్రేమ్ కుమార్ కథ సెట్ అయింది. నా కామెడీ టైమింగ్‌ను సంతోష్, శివ బాగా నమ్మేవారు. కరోనా వల్ల ఈ సినిమా కాస్త ఆలస్యమైంది. ఈ మూవీ పాయింట్ కొత్తగా ఉంటుంది. నేను ఇది వరకు ఎవరి దగ్గరా అసిస్టెంట్ డైరెక్టర్‌గా పని చేయలేదు. కానీ నేను చాలా ప్రొడక్షన్ కంపెనీల్లో రైటర్‌గా పని చేశాను. నా యాక్టింగ్ కెరీర్ కూడా ఈ సినిమాకు బాగా కలిసి వచ్చింది. హను రాఘవపూడి, సుకుమార్, వంశీ పైడిపల్లి, త్రివిక్రమ్, నగేష్ కుకునూర్ ఇలా అందరూ ఎంతో పర్ఫెక్ట్‌గా సినిమాను ప్లాన్ చేసి తీస్తారు. ఒక్కొక్కరిది ఒక్కో స్టైల్ ఉంటుంది. నేను నటుడిగా వాళ్లతో ఇంటరాక్ట్ అయినప్పుడు ఎన్నో విషయాలు తెలుసుకున్నాను. ఆ అనుభవాలన్నీ ఈ సినిమాకు ఉపయోగపడ్డాయి. సినిమాల్లో పెళ్లి సీన్‌లో చివర్లో హీరో వచ్చి.. హీరోయిన్ పెళ్లి ఆపుతాడు. హీరో హీరోయిన్లు కలిసిపోతారు. కానీ ఆ పెళ్లి కొడుకు గురించి ఎవ్వరూ ఆలోచించరు. వాడికి కూడా ఓ జీవితం ఉంటుంది. అది చెప్పేందుకే ఈ ప్రేమ్ కుమార్ సినిమాను తీశాం. విశ్వక్ సేన్ అశోకవనంలో అర్జున కళ్యాణం సినిమా టీజర్ చూసినప్పుడు కాస్త భయపడ్డాను. ఇదేంటి నా కాన్సెప్ట్ లాగా ఉందే అని అనుకున్నాను. కానీ ఆ మూవీ దర్శకుడితో మాట్లాడాక.. కాన్సెప్ట్ వేరని అర్థమైంది. సంతోష్, నేను, శివ ముగ్గురం కూడా ఎక్కడో ప్రారంభించి ఇక్కడి వరకు రావడమే సక్సెస్‌గా భావిస్తాం.




## 25న మహానటులు

దర్శకుడు అశోక్ కుమార్ తెరకెక్కించిన కొత్త సినిమా మహానటులు. ఏబీఆర్ ప్రొడక్షన్స్ అండ్ ఏబీఆర్ ఎంటర్ టైన్ మెంట్స్ బ్యానర్స్ పై అనిల్ బోధిరెడ్డి, డాక్టర్ తిరుపతి ఆర్ యర్రంరెడ్డి నిర్మించారు. అభినవ్ మణికంఠ, గోల్డీ నిస్సీ, మ్యాడీ వీజే, పవన్ రమేష్, భరత్ రెడ్డి తదితరులు కీలక పాత్రల్లో నటించారు. జాతిరత్నాలు తరహాలో హిలేరియస్ ఎంటర్ టైనర్ గా రూపొందిన మహానటులు సినిమా ఈ నెల 25న గ్రాండ్ గా రిలీజ్ కు రెడీ అవుతోంది. ఈ సందర్భంగా దర్శకుడు అశోక్ కుమార్ మాట్లాడుతూ నేను ఇప్పటిదాకా డిఫరెంట్ మూవీస్ చేశాను కానీ కామెడీ జానర్ టచ్ చేయలేదు. ఫన్, హిలేరియస్ ఎంటర్ టైన్ మెంట్ తో నేను రూపొందించిన చిత్రమిది. మన చుట్టూ ఉండే ఓ నాలుగు క్యారెక్టర్స్ కథలో ఉంటారు. ఈ నలుగురు టీమ్ గా మారి మహానటులు అనే యూట్యూబ్ ఛానెల్ ను ఎలా డెవలప్ చేశారు అనేది కథ. మీరు ఈ సినిమా ఎంజాయ్ చేస్తారని నమ్మకంగా చెప్పగలను. ఈ నెల 25న థియేటర్ లో మా సినిమా చూడండి. అన్నారు.

# రష్మిక మరో జాక్ పాట్



కెరీర్ ప్రారంభించిన ఐదేళ్లలోనే అగ్ర కథానాయికగా ఎదిగేసిన రష్మిక మందన్న నేషనల్ క్రష్ గా భారీ ఫాలోయింగ్ ని ఆస్వాధిస్తోంది. పుష్ప చిత్రంతో పాన్ ఇండియా కథానాయికగా ఓ వెలుగు వెలిగిన ఈ బ్యూటీ తదుపరి పుష్ప 2 యానిమల్ (రణబీర్ హీరో)లాంటి భారీ సినిమాల్లో నటిస్తోంది. ఈ రెండు సినిమాలతో తన స్టార్ డమ్ మరో స్థాయికి రైజ్ అవుతుందని రష్మిక నమ్మకంగా ఉంది. ఇంతలోనే రష్మికను మరో జాక్ పాట్ వరించింది. చియాన్ విక్రమ్ విజయ్ సేతుపతి లాంటి పవర్ హౌస్ హీరోలతో భారీ మల్టీస్టారర్ లో రష్మిక నటించనుందని తెలుస్తోంది. మలయాళ దర్శకుడు 2018 ఫేం జూడ్ ఆంథోని ఈ చిత్రానికి దర్శకత్వం వహించనున్నారు. జూడ్ ఇప్పటికే మలయాళంలో వరస బ్లాక్ బస్టర్లతో దూకుడుమీదున్నారు. ఇప్పుడు చియాన్ విక్రమ్ సేతుపతి లాంటి జాతీయ అవార్డ్ గ్రహీతలతో కలసి పని చేయనున్నాడు. నిజానికి ఇద్దరు టాప్ హీరోలతో పాన్ ఇండియా హీరోయిన్ గా రష్మిక ఎంపిక బిజినెస్ పరంగా ఎంతో హైప్ ని పెంచుతుందనడంలో సందేహం లేదు. జూడ్ ప్రాజెక్ట్ కి రష్మిక మందన ప్రధాన అస్సెట్ కానుంది. అయితే తాజా నివేదికల ప్రకారం, ఈ ప్రాజెక్ట్ కోసం రష్మిక విజయ్ సేతుపతి పేర్లు ఇంకా ఖరారు కాలేదు. ఇద్దరు తారలతో చర్చలు జరుగుతున్నాయి. అన్నీ ఓకే అయితే అధికారికంగా ప్రాజెక్టును ప్రకటిస్తారు. దీనిని లైకా ప్రొడక్షన్స్ అత్యంత భారీ బడ్జెట్ తో నిర్మించనుంది. జూడ్ ఆంథనీ జోసెఫ్ 2014లో 'ఓం శాంతి ఓషానా' పెద్ద విజయం సాధించింది. నజ్రియా నజీమ్, నివిన్ పౌలీ, వినీత్ శ్రీనివాసన్ వంటి ప్రతిభావంతులైన స్టార్లతో ఈ సినిమాని తెరకెక్కించారు జూడ్. 2018 రూపొందించడానికి ముందు మొత్తం మూడు చిత్రాలకు జూడ్ దర్శకత్వం వహించాడు. 2018 చిత్రం భారీ కమర్షియల్ విజయాన్ని అందుకుని మలయాళ సినిమా చరిత్రలో అత్యధిక వసూళ్లు సాధించిన చిత్రంగా అవతరించింది. కేరళ వరదల ఆధారంగా రూపొందించిన 2018 సహజసిద్ధంగా తెరకెక్కిన సంగతి తెలిసిందే.

Published by Rajini Pagilla on behalf of Keerthi Media House, Editor : Gaddam Shyam. RNI No APTEL/2010/32877.